ఆంధ్రజ్యోతి


ANDHRAJYOTHY

అన్నమయ్య


జిల్లా వార్తలు

5

ఆదివారం 23 మార్చి 2025



రంజాన్ వేళలు



	ఇఫ్తార్ (ఆదివారం సాయంత్రం)	సెహరీ (సోమవారం ఉదయం)
రాయచోటి	6.31	4.57
మదనపల్లె	6.32	5.01
రాజంపేట	6.29	5.05
పీలేరు	6.30	4.55

ఎటువంటి కష్టం లేకుండా.. డబ్బు సంపాదించాలి.. కడుపులో కూడు కదలకుండా... ఒంటికి చెమట పట్టకుండా.. కుదిరితే రాత్రికి రాత్రే కోటీశ్వరులం అయిపోవాలి అని పగటికలలు కంటున్న వాళ్లకు కనిపిస్తున్న పెద్ద అవకాశం ఆన్‌లైన్ బెట్టింగ్.. తమ చేతిలోని ఫోన్‌లో అందుబాటులో ఉన్న వందలాది బెట్టింగ్ యాప్‌లలో ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు బానిసలుగా మారిపోతున్నారు. సినీ నటులు, క్రీడాకారులు, యూట్యూబర్లు తాము ఈ యాప్‌లో బెట్టింగ్ ఆడి ఇంత సంపాదించాం.. అంత సంపాదించామంటూ ప్రకటనలు ఇస్తుండటంతో ఇదంతా నిజమని నమ్మిన వేలాది మంది విద్యార్థులు, యువతీ యువకులు, ఉద్యోగులు ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిసలుగా మారిపోతున్నారు. బెట్టింగ్‌లలో లక్షలాది రూపాయలు పోగొట్టుకుని అప్పులపాలై ప్రాణాలను బలవంతంగా తీసుకుంటున్నారు. ఇలా జిల్లాలో మూడు సంవత్సరాలుగా పలువురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, విద్యార్థులు, యువకులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు.



బెట్టింగ్ బెట్టింగ్

- ప్రాణాలు తీస్తున్న ఆన్‌లైన్ బెట్టింగ్‌లు
- యాప్‌ల ప్రచారంలో ప్రముఖులు
- ఆకర్షణకు లోనై అప్పుల ఊబిలో యువత
- అవి తీర్చలేక ఆత్మహత్యలు..
- నిషేధమే.. బెట్టింగ్ యాప్‌లకు పరిష్కారమా?

(రాయచోటి-ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం రాష్ట్రంలో బెట్టింగ్ యాప్‌ల పేరుతో గంటకు వందల కోట్ల వ్యాపారం జరుగుతోంది. క్రికెట్, ఫుట్‌బాల్, హాకీ, బ్యాడ్మింటన్, ఇలా అనేక రకాల క్రీడల్లో ఆన్‌లైన్ బెట్టింగ్ కాస్తుండగా.. కొందరు జూదం కూడా ఆన్‌లైన్‌లో ఆడుతున్నారు. దేశంలో కోట్లాది మంది తమ సంపాదనలో దాదాపు 50 శాతం బెట్టింగ్‌పైనే పెడుతున్నారనడంలో అతిశయోక్తి లేదు. ఇందులో బాగా చదువుకున్న విద్యావంతులు కూడా ఉండడం గమనార్హం. విద్యార్థులు కాలేజీలలో చెల్లించాల్సిన ఫీజులతో బెట్టింగ్ కాస్తున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. పలువురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఈ ఆన్‌లైన్ బెట్టింగ్‌లో సర్వం కోల్పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ జాడ్యం పట్టణాల నుంచి పల్లెలకూ పాకింది. చేతిలో ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్న విద్యార్థులు, యువకుల్లో దాదాపు 70 శాతం మంది ఏదో ఒక క్రీడకు సంబంధించి ఆన్‌లైన్ బెట్టింగ్ కాస్తున్నారనే చెప్పవచ్చు.

అరచేతిలోనే అన్ని యాప్‌లు

చేతిలో ఉన్న ఫోన్‌లోనే అన్ని రకాల యాప్‌లు అందుబాటులో ఉంటున్నాయి. దీంతో చాలామంది యువత స్కిల్‌గేమ్ పేరుతో మొబైల్‌యాప్స్‌లో వచ్చే రమ్మీ సర్కిల్, రమ్మీ వర్క్స్, తీన్‌పత్తి, లక్కీ సెవెన్, డ్రాగన్ టైగర్, వంటి అనేక యాప్‌లలో ఆన్‌లైన్ జూదం ఆడుతున్నారు. ఇదే సమయంలో క్రికెట్‌ను ఓ వ్యసనంగా చూసే మన దేశంలో క్రికెట్‌కు సంబంధించి వందలాది బెట్టింగ్ యాప్‌లు ఫోన్లలో అందుబాటులో ఉన్నాయి. క్రికెట్‌లో మ్యాచ్ టాస్ ఎవరు గెలుస్తారు? అనే దగ్గర నుంచి ప్రతి బాల్‌కు ఏం జరుగుతుందో? అని బెట్టింగ్‌కు పాల్పడుతున్నారు. దీనివల్లే ఎక్కువ మంది డబ్బు పోగొట్టుకుంటున్నారు. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు మొదలయ్యాయి. ఈ ఐపీఎల్‌లో వేలాది మంది డబ్బు పోగొట్టుకుంటారనే చెప్పవచ్చు. వీటికి ప్రచారకర్తలుగా సినీ నటులు, ప్రముఖులు, యూట్యూబర్లు ఉండటంతో అమాయకులు వీరి మాటలు నమ్మి బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు.

పలువురి ఆత్మహత్యలు

ఆన్‌లైన్ బెట్టింగులో డబ్బు పోగొట్టుకున్న పలువురు యువత ఆత్మహత్య చేసుకున్న ఘటనలు జిల్లాలో అనేకం ఉన్నాయి. అయితే వాళ్ల కుటుంబ సభ్యులు తమ బిడ్డలు బెట్టింగ్ వల్ల ఆత్మహత్యలు చేసుకున్నట్లు చెప్పడం లేదు. ఇటీవల కొన్ని నెలల కిందట కురబలకోట మండలం రైల్వేట్రాక్‌పైన ఇద్దరు యువకులు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లో డబ్బు పోగొట్టుకుని వాళ్లు ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రచారంలో ఉంది.

- వాల్మీకిపురం మండలం చింతపర్తి గ్రామంలో కూడా ఓ యువకుడు బెట్టింగ్‌తో అప్పుల పాలై ఆత్మహత్య చేసుకున్నాడు.
- ఇటీవల మదనపల్లె మండలంలో వివాహమైన యువకుడు అప్పుల పాలై ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.
- కురబలకోట మండలం ముదివేడు పంచాయతీకి చెందిన బెంగళూరులో పనిచేసే ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సైతం ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల అప్పుల పాలై ఆత్మహత్య చేసుకున్నాడు.
- బి.కొత్తకోట మండలానికి చెందిన హైదరాబాదులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఒకరు ఇలాగే ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల బలవంతంగా ప్రాణాలు తీసుకున్నాడు.

ఆన్‌లైన్ బెట్టింగ్‌ను ఆపేదెలా?

రెండు తెలుగు రాష్ట్రాలలోనూ ప్రస్తుతం సర్వత్రా జరుగుతున్న చర్చ ఒకటే.. ఆన్‌లైన్ బెట్టింగ్‌ను ఆపేదెలా? అసలు సాధ్యమవుతుందా? ఇప్పటికైతే ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వాహకులపై ఫోకస్ చేశారే కానీ అసలు ట్రాక్‌ను నిలువరించడం ఎలాగో తెలియడం లేదు. బెట్టింగ్ యాప్ ప్రమోటర్లపై కేసులు పెట్టారు. చాలామందిని విచారణకూ పిలిచారు పలువురిని అరెస్టు కూడా చేశారు. పరారీలో ఉన్న వాళ్ల కోసం వేట సాగిస్తూనే ఉన్నారు. ఇదంతా అసలు సమస్యకు పరిష్కారమేనా? అసలు బెట్టింగ్ లేకుండా చేయడం సాధ్యమేనా? నిర్వాహకులను పట్టుకోవడం సాధ్యమయ్యేనా? ఇప్పుడిదే సవాలుగా మారింది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధించాలా? కేంద్ర ప్రభుత్వమా అనేది కూడా చర్చనీయాంశంగా ఉంది. అయితే ఈ నేపథ్యంలో ఆన్‌లైన్ బెట్టింగ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రజల్లో అవగాహన కల్పిస్తోంది.

సరైన చట్టాలెక్కడ?

ఇంటర్నెట్ ఆవిర్భావానికి ముందు దేశంలో జూదం చట్టాలు ప్రవేశపెట్టారు. అందు వల్ల ఈ చట్టాల నిబంధనల్లో ఆన్‌లైన్ జూదం గురించి స్పష్టంగా లేదు. భారతరాజ్యాంగం ప్రకారం బెట్టింగ్, జూదంపై నిర్దిష్ట చట్టాలను రూపొందించుకునే అధికారం రాష్ట్ర శాసనసభలకు ఉంది. దేశవ్యాప్తంగా బెట్టింగ్, జూదం గురించి ఒకే ఒక చట్టం లేదు. అయితే చాలా రాష్ట్రాలు జూదం, బెట్టింగ్ అనే చట్ట నిబంధనలను పబ్లిక్ జూదం చట్టం 1867 ప్రకారం కలిగి ఉన్నాయి. గేమింగ్ అంశం ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉంది. ప్రజలు, యువతీ యువకులు, విద్యార్థులు, ఉద్యోగులను అప్పుల్లోకి నెడుతున్న ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లను అరికట్టేందుకు రాజ్యాంగ సవరణ చేసి గేమింగ్‌ను కేంద్రం ఉమ్మడి జాబితాలోకి చేర్చాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను నిషేధించేందుకు నిర్ణయాలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

27 నుంచి దక్షిణ భారత ప్రాంతీయ వ్యవసాయ ప్రదర్శన

కలికిరి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): గుంటూరు వ్యవసాయ వర్సిటీ లాం ఫాం ప్రాంగణంలో ఈనెల 27 నుంచి 29 తేదీ వరకు దక్షిణ భారత ప్రాంతీయ వ్యవసాయ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆచార్య ఎన్జీ రంగా, కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న ఈ ప్రతిష్టాత్మక ప్రదర్శనలో ఏపీ, తెలంగాణా, తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి, కర్నాటక, లక్షద్వీప్‌ల నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తలు, పారిశ్రామికవేత్తలు, రైతులు, రైతు సహకార సంఘాలు, ఎన్జీవోలు పాల్గొననున్నారు. ప్రదర్శనలకు సంబంధించి 200కుపైగా విభాగాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో వివిధ పంటల్లో నూతన వంగడాల ప్రదర్శన, నూతన సాంకేతిక పద్ధతులు, విలువ ఆధారిత ఉత్పత్తులు, వ్యవసాయ యాంత్రీకరణ, ఉద్యాన, పాడి, మత్స్య రంగాల్లో నూతన సాంకేతికతల ఆవిష్కరణలుంటాయి. ఆసక్తి ఉన్న అన్నమయ్య జిల్లాలోని రైతులు కూడా పాల్గొనేందుకు అవకాశాన్ని కల్పిస్తున్నారు. కేవీకే సమన్వయంతో ఈ ప్రదర్శనకు రైతులు హాజరు కావచ్చు. ఈలోగా 8008500320 నెంబరును సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవడంతో పాటు పూర్తి వివరాలను కూడా తెలుసుకోవచ్చు.

6 నుంచి బ్రహ్మోత్సవాలు

- 11న కల్యాణోత్సవం.. 12న రథోత్సవం



రాజంపేట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : ఒంటిమిట్ట కోదండరాముడి బ్రహ్మోత్సవాల వివరాలను తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. ఈ మేరకు టీటీడీ, పౌర సంబంధాల శాఖ ప్రకటన విడుదల చేసింది. ఏప్రిల్ 6 నుంచి 14వ తేదీ వరకు కోదండరాముని బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఇందులో భాగంగా అత్యంత కీలకఘట్టమైన ఒంటిమిట్ట కోదండరామ కల్యాణోత్సవాన్ని ఏప్రిల్ 11వ తేదీ సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8.30 గంటలకు వరకు సీతారాముల కల్యాణోత్సవం నిర్వహించనున్నారు.

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 1న కోయిల్ ఆల్వార్ తిరుమంజనం సేవ నిర్వహించనున్నారు. ఏప్రిల్ 5న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు. 6వ తేదీ ఉదయం ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

7వ తేదీ ఉదయం వేణుగాన అలంకారం, రాత్రి హంసవాహనసేవ, 8న ఉదయం వటపత్రశాయి అలంకారం, రాత్రి సింహవాహనం, 9న ఉదయం నవనీతకృష్ణాలంకారం, రాత్రి హనుమంత వాహనం, 10న ఉదయం మోహినీ అలంకారం, రాత్రి గరుడసేవ ఉంటాయి. 11న ఉదయం శివధనుర్బాణాలంకారం, రాత్రి కల్యాణోత్సవం, గజవాహన సేవ నిర్వహిస్తారు. 12న ఉదయం రథోత్సవం, 13 ఉదయం కాళీయమర్ధన అలంకారం, రాత్రి అశ్వవాహన సేవ ఉంటుంది. 14న ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణం, 15న సాయంత్రం పుష్పయాగం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

రాయచోటి మున్సిపాలిటీలో

8 మంది అధికారులపై ఏసీబీ కేసులు

- ఇందులో ముగ్గురు పూర్వ కమిషనర్లపై కూడా.. ● అందరికీ నోటీసులు జారీ చేసిన ప్రభుత్వం

కలికిరి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): రాయచోటి మున్సిపాలిటీలో మొత్తం 8 మంది అధికారులపై ఏసీబీ కేసులు నమోదు చేసింది. ఈ మేరకు వీరందరికీ శుక్రవారం రాత్రి పొద్దుపోయిన తరువాత ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కేసులు నమోదైన వారిలో గతంలో అంటే 2022 ప్రాంతంలో పనిచేసిన వారు, ప్రస్తుతం అక్కడే కొనసాగుతున్న వారూ ఉన్నారు. కేసులు నమోదైన వారిలో గతంలో కమిషనర్లుగా పనిచేసిన రాయప్రోలు రాంబాబు, జ్యోతి ఎస్.పి.రాజూ బాకూరు, సూరపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ సి.లక్ష్మీనారాయణమ్మ, పూర్వ టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్లు ఎస్.మహబూబ్‌బాషా, పూర్వ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు అరవ సతీష్‌కుమార్, ముసలమడుగు మునిలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ భార్గవి కూడా ఉన్నారు. 2022 జనవరి 24 రాయచోటి మున్సిపల్ కార్యాలయంపై ఏసీబీ దాడులు నిర్వహించి ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. వివిధ రకాల అక్రమాలు, అనుమానాస్పద అంశాలు, దుర్వినియోగాలను ఏసీబీ గుర్తించింది. ఏసీబీ నమోదు చేసిన అభియోగాలన్నింటిలోనూ ఈ 8 మంది పాత్ర ఉన్నట్లు ఏసీబీ నిర్ధారించింది. అయితే ఈ విషయాలేవీ వెలుగులోకి రాకుండా విషయం అంతటితో మరుగునపడిపోయింది. చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన అనంతరం తాజాగా ఈ కేసుకు సంబంధించిన పూర్వాపరాలను ఏసీబీ డైరెక్టర్ జనరల్ నవంబరు 6న ప్రభుత్వం దృష్టికి తెచ్చారు.

పూర్వాపరాలను పరిశీలించిన ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. ఫలితంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎనిమిదిమందికీ శుక్రవారం నోటీసులు జారీ చేసింది. నోటీసులతో పాటు విడిగా అభియోగాలకు సంబంధించిన వివరాలను, ఏసీబీకి లభించిన ఆధారాలు, సాక్ష్యుల వివరాలను జతపరిచినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎనిమిది మందినీ కలిపి ఒకే కేసుగా పరిగణిస్తున్నట్లు కూడా తెలిపింది. పదిహేను రోజులలోగా ఆరోపణలన్నింటికీ సమాధానాలు పంపాలని ఆదేశించింది. దీనికి సంబంధించి ఎలాంటి రాజకీయపరమైన లేదా బయట నుంచి ఒత్తిళ్లు తెచ్చినా లేదా సిఫారసులు చేసినా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి తెలిసే ఉంటుందని నిర్ధారణకు రావలసి ఉంటుందని ప్రభుత్వం హెచ్చరించింది. ఈ మేరకు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ నోటీసులు జారీ చేశారు.

ధరాపాతం!

- భారీగా పతనమైన తీపి గుమ్మడి ధర
- కిలో రూ.2కూ కొనేవారు లేరు
- కోత కూలీలు రావని.. పొలాల్లోనే..

6



ఆంధ్రజ్యోతితో తెలుగువారిది

విడదీయరాని బంధం

- కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి
- లక్కీడ్రా తీసిన అతిథులు

చెన్నూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): తెలుగు ప్రజలు ఎక్కడున్నా వారికి ఆంధ్రజ్యోతితో విడదీయరాని బంధం ఉందని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు. ఆంధ్రజ్యోతి 22వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కార్ అండ్ బైక్ రేస్ లక్కీ డ్రా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రెండు రాష్ట్రాల్లోని ఆంధ్రజ్యోతి పాఠకులకు లక్కీ డ్రా ద్వారా కోటి రూపాయల బహుమతులు ఇవ్వనున్నారు. ఇందులో భాగంగా శనివారం కడప జిల్లా యూనిట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన లక్కీ డ్రా కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రజ్యోతికి ఆంధ్రులన్నా ఆంధ్రులకు ఆంధ్రజ్యోతి అన్నా ఎనలేని అభిమానమన్నారు. నిత్యం నూతన కథనాలతో ప్రజల్లోకి వెళుతున్న ఆంధ్రజ్యోతి లక్కీ డ్రా ద్వారా పాఠకులకు ఎన్నో కానుకలు అందించాలనుకోవడం అభినందనీయమన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచిన ఆంధ్రజ్యోతికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రతి యేటా ఇలాంటి లక్కీడ్రా నిర్వహించడం అభినందనీయమన్నారు. మొత్తం 20 యూనిట్లలో ఆంధ్రజ్యోతి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ 22 ఏళ్లు పూర్తి చేసుకోవడం సంతోషకరమన్నారు. విశ్వప్రగతి చిట్‌ఫండ్స్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ తుంగా రమణయ్య మాట్లాడుతూ ఎప్పటికప్పుడు నిత్య నూతనంగా సరికొత్త కథనాలతో పాఠకుల మనసులు చూరగొంటున్న ఆంధ్రజ్యోతికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



ఆంధ్రజ్యోతి లక్కీడ్రా సందర్భంగా మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, చిత్రంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్, బ్యూరో ఇన్‌చార్జి ఆంజనేయులు, బ్రాంచ్ మేనేజర్ అబ్బిగారి నరసయ్య, ఎడిషన్ ఇన్‌చార్జి సుంకోజి దేవేంద్రాచారి, విశ్వప్రగతి చిట్‌ఫండ్స్ డైరెక్టర్ తుంగా రమణయ్య, ఏబీఎన్ బ్యూరో శ్రీనివాసులు



లక్కీ డ్రా తీసి మొదటి బహుమతి విజేత తన్మయి తల్లి అనితను ఫోన్ ద్వారా అభినందిస్తున్న కలెక్టర్ శ్రీధర్




లక్కీ డ్రా కార్యక్రమానికి హాజరైన ఆంధ్రజ్యోతి పాఠకులు

మొదటి విజేత ప్రొద్దుటూరు వాసి

కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి చేతుల మీదుగా లక్కీ డ్రా తీసి మొదటి విజేతను తెలిపారు. మొదటి విజేత ప్రొద్దుటూరుకు చెందిన గిద్దలూరు తన్మయితో కలెక్టర్ ఫోనులో మాట్లాడి అభినందనలు తెలిపారు. అలాగే రెండో డ్రాను హరిప్రసాద్ తీయగా వేంపల్లెకు చెందిన ఎం.శ్రీనాథ్ విజేత అయ్యాను. తుంగా రమణయ్య తీసిన డ్రాలో బద్వేలుకు చెందిన ఎస్.భవాని మూడో విజేతగా నిలిచారు. వంద కన్సొలేషన్ బహుమతుల్లో మొదటి డ్రాను చెన్నూరు తహశీల్దారు సరస్వతి చేతుల మీదుగా తీశారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ అబ్బిగారి నరసయ్య, ఎడిషన్ ఇన్‌చార్జి సుంకోజి దేవేంద్రాచారి, బ్యూరో ఇన్‌చార్జి ఎక్కంటి ఆంజనేయులు, డిప్యూటీ సర్క్యులేషన్ మేనేజర్ కె.రామ్మోహన్‌రెడ్డి, ఏడీవీటీ మేనేజర్ డి.శ్రీధర్, ఏబీఎన్ ప్రతినిధి శ్రీనివాసులు, కడప పీసీ ఇన్‌చార్జి విలియం జాన్, ఆంధ్రజ్యోతి సిబ్బందితో పాటు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పాఠకులు లక్కీడ్రా లో పాల్గొన్నారు.

18 ఏళ్లుగా ఆంధ్రజ్యోతి చదువుతున్నా



18 ఏళ్లుగా ఆంధ్రజ్యోతి పత్రిక మా ఇంటికి వస్తుంది. లక్కీడిప్ ద్వారా ద్వితీయ బహుమతి ఫ్రిజ్ రావడం సంతోషంగా ఉంది. మేము ఫ్యాన్లు, ఫ్రిజ్‌లు తయారుచేసే షాపు నిర్వహిస్తున్నాం. లక్కీడిప్‌లో ద్వితీయ బహుమతి పొందడం చాలా సంతోషంగా ఉంది. ప్రతి సంవత్సరం కూపన్లు పంపుతున్నా. ఈ ఏడాది కచ్చితంగా వస్తుందని ఆశించాను. అదృష్టం వరించింది. నిజాలను నిర్భయంగా, ఉన్నది ఉన్నట్లు రాయడం ఆంధ్రజ్యోతిలో చూస్తుంటాను. అందుకే ఎంతో మంది వేరే పేపర్ వేసుకోండని చెప్పినా.. నేను ఆంధ్రజ్యోతి పత్రికనే చదువుతున్నా.

- మిట్టా నరసింహ, ద్వితీయ బహుమతి, వేంపల్లె

'ఆంధ్రజ్యోతి' మా ఇంటి పత్రిక



'ఆంధ్రజ్యోతి' మా ఇంటి పత్రిక. పదేళ్ల క్రితం గిద్దలూరు అనిల్‌తో నాకు పెళ్లి అయి అత్తగారింటికి వచ్చినప్పటి నుంచి ఇంట్లో నేను రోజూ చూసేది ఆంధ్రజ్యోతి పత్రికే. మా మామ గారు గిద్దలూరు అంకన్నగారు ఆంధ్రజ్యోతికి పెద్ద అభిమాని. నిజాలు నిర్భయంగా రాయగల పత్రిక ఆంధ్రజ్యోతి ఒక్కటే. 2016లో మా పాప తన్మయి పుట్టినప్పుడు ఆ పాప పేరుతో లక్కీ డిప్‌లో పాల్గొన్నాం. అప్పుడు కన్సొలేషన్ బహుమతి గా రైస్ కుక్కర్ వచ్చింది. అప్పటి నుంచి మిస్ కాకుండా ప్రతిసారి తన్మయి పేరుతో లక్కీ డిప్‌లో పాల్గొంటున్నాం. ఇన్నేళ్లకు మాకల ఫలించి ఫస్ట్ ప్రైజ్ వచ్చింది. -

తన్మయి తల్లి అనిత, మొదటి బహుమతి, ప్రొద్దుటూరు

సంతోషంగా ఉంది



ఆంధ్రజ్యోతి దినపత్రిక నిర్వహించిన లక్కీడిప్‌లో విజేతగా నిలిచి టీవీని దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉంది. వార్తల విషయంలో ప్రజలపక్షాన నిలబడి వారి సమస్యలు పరిష్కరించడ మే కాకుండా ఇలా లక్కీడిప్‌లు ఏర్పాటు చేసి ఆంధ్రజ్యోతి అభిమానులకు బహుమతులు అందజేయడం హర్షించదగ్గ విషయం. మాకు ఎప్పటినుంచో టీవీ తెచ్చుకోవాలనే కోరిక ఉండేది. ఆంధ్రజ్యోతి పత్రిక ద్వారా ఆ కోరిక తీరడం సంతోషం. ఆరోగ్యానికి సంబంధించిన విషయాలు, మహిళల విజయాలు ఆంధ్రజ్యోతిలో నాకు బాగా నచ్చుతాయి.

- భవాని, తృతీయ బహుమతి, బద్వేలు



ధర లేకపోవడంతో తోటల్లోనే వదిలేసిన గుమ్మడికాయలు

ధరాపాతం!

సిరులు కురిపించిన తీపి గుమ్మడి సాగు ఇప్పుడు రైతుకు గుదిబండగా మారుతోంది. గత ఏడాది ఆగస్టు నుంచి జనవరి వరకు కిలో రూ.6 నుంచి రూ.16 వరకు ఉన్న ధర, గత ఇరవై రోజుల్లో కిలో రూ.2 కు పడిపోయింది. కాయల కొనుగోలుకు వ్యాపారులు ముందుకు రాక పోవడంతో, దిక్కుతోచని రైతులు గుమ్మడి కాయలను తోటల్లోనే వదిలేస్తున్నారు. మరికొంత మంది తోటల్లో చూడలేక తెంపి పొలం బయట చెట్ల కిందనో, రోడ్డు పక్కనో పడేస్తున్నారు. విత్తనం పెట్టినపుడు ఉన్న ధర దిగుబడి వచ్చే సమయానికి లేకపోవడంతో పెట్టుబడి కూడా దక్కక నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మన గుమ్మడి ఎగుమతి అయ్యే రాష్ట్రాల్లో ఇపుడు దిగుబడులు వస్తుండటమే ధరల పతనానికి కారణమని రైతులు వాపోతున్నారు.

- భారీగా పతనమైన తీపి గుమ్మడి ధర
- కిలో రూ.2కూ కొనేవారు లేరు
- కోత కూలి కూడా రాదని.. పొలాల్లోనే..
- పొలం గట్లపై కుప్పలుగా.. కోసిన కాయలు
- పెట్టుబడికీ గండి!

తంబళ్లపల్లె, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): తక్కువ పెట్టుబడితో నికరమైన ఆదాయం వస్తుండటంతో మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లో క్రమక్రమంగా గుమ్మడి సాగు పెరుగుతోంది. ఈ క్రమంలో గత డిసెంబరు, జనవరి మాసాల్లో రెండు నియోజకవర్గాల్లో సుమారు 200 ఎకరాలకు పైగా గుమ్మడిని సాగు చేశారు. దున్నకం దగ్గర నుంచి విత్తనం, ఎరువులు, కాయలు కోత కూలీలు అన్నీ కలిపి ఎకరాకు సుమారు రూ.20 నుంచి రూ.25 వేలు వరకు పెట్టుబడి పెట్టారు. సాధారణంగా భూమి స్వభావం, అనుకూలతను బట్టి ఒక ఎకరానికి సరాసరి 7 నుంచి 10 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. గత ఏడాది ఆగస్టు నుంచి డిసెంబరు, జనవరి వరకు గుమ్మడి ధరలు కిలో రూ.6 నుంచి రూ.16 మధ్యలో ఉండేవి. తీరా దిగుబడి వచ్చేసరికి కిలో ధర రూ.1, 2లకు పడిపోయిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఎకరాకు 9 టన్నుల దిగుబడి వస్తే, కిలో రూ.2 చొప్పున విక్రయిస్తే రూ.18వేలు ఆదాయం వస్తుంది. పెట్టుబడి రూ.20వేలు అనుకున్నా, సొంత కష్టం పోనూ రైతుకు రూ.2వేలు నష్టం వస్తుంది. అయితే, కిలో రూ.4లకు ధర పలికినా నష్ట ఉండదని రైతులు చెపుతున్నారు.

ఆ ఐదు నెలలు మంచి డిమాండ్

సాధారణంగా మన నేలల్లో పండిన గుమ్మడికి సెప్టెంబరు నుంచి జనవరి వరకు బయట రాష్ట్రాల్లో మంచి డిమాండ్ ఉంటుంది. పొరుగు రాష్ట్రాలైన కర్నాటక, తమిళనాడులతో పాటు కలకత్తా, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, అస్సాం తదితర రాష్ట్రాలకు లారీల్లో ఎగుమతి అవుతుంటాయి. అక్కడి ప్రజలు గుమ్మడి కాయలను ఎక్కువగా హల్వా, స్వీట్లు, కేకులతో పాటు సాంబారుల్లో ఉపయోగిస్తుంటారు. సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు, జనవరి మాసాల్లో వినాయకచవితి, దీపావళితో పాటు పెద్ద పండుగలైన దసరా, సంక్రాంతి ఉండటంతో బయటి రాష్ట్రాల్లో తీపి గుమ్మడికి మంచి డిమాండ్ ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఇక్కడి రైతులు జూన్ నుంచి సెప్టెంబరు నెలల్లో ఎక్కువగా గుమ్మడిని సాగు చేస్తుంటారు. అయితే, మహాశివరాత్రి, రానున్న ఉగాది పండుగలను దృష్టిలో ఉంచుకుని మంచి ధర ఉంటుందనే నమ్మకంతో పలువురు రైతులు డిసెంబరు, జనవరి నెలల్లో గుమ్మడిని సాగు చేశారు. తీరా పంట చేతికొచ్చే సమయంలో ధరలు పతనం కావడంతో కాయలను కొనే వారే లేక తోటలోనే వదిలేస్తున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు.



ధర పతనం కావడంతో వదిలేసిన గుమ్మడి తోట

వ్యాపారులు రావడం లేదు

సాధారణంగా వ్యాపారులు నేరుగా తోట వద్దకు వచ్చి కాయలు కొనుగోలు చేసి బయటి రాష్ట్రాలకు ఎగుమతి చేస్తుంటారు. కాయలు పక్వానికి రాకముందే వ్యాపారులు తోటల్లో వాలిపోయి ముందుగానే రేటు కుదుర్చుకుని అడ్వాన్సులు ఇస్తుంటారు. అయితే నెల రోజులుగా గుమ్మడి తోటల్లో ఆ పరిస్థితి కనిపించడం లేదు. వ్యాపారులకు రైతులు పదే, పదే ఫోన్లు చేసి మా దగ్గర పంట ఉంది ఎంతో కొంత ఇచ్చి కోసుకెళ్లండి అంటున్నా వారు ఈ రోజొస్తాం, రేపొస్తాం, ఇప్పుడు ధర లేదు అంటూ కాలం గడిపేస్తున్నారు. దీనికి కారణం మన కాయలు దిగుమతి చేసుకుంటున్న రాష్ట్రాల్లో గుమ్మడి దిగుబడులు వస్తుండడంతో ధర కుప్పకూలినట్లు రైతులు చెపుతున్నారు.



కొనుగోలుదారులు రాకపోవడంతో చెట్టకింద పడేసిన గుమ్మడికాయలు

కాయలు తెంపి చెట్టు కింద పోశా..



నేను మూడు ఎకరాల్లో గుమ్మడి సాగు చేశాను. పంటకు సుమారు రూ.60వేలకు పైగా పెట్టుబడి వచ్చింది. డిసెంబరు, జనవరి నెలల్లో కిలో రూ.10 నుంచి 6 వరకు పలికిన ధర మార్చిలో రూ.2, 1లకు పడిపోయింది. పదిహేను, ఇరవై రోజులు ఎదురు చూసినా కాయలు కొనడానికి వ్యాపారస్తులు ఎవ్వరూ రాలేదు. దీంతో కాయలను వీకి పొలం పక్కన చెట్టు కింద పోశాను.

\- ధనుంజయరెడ్డి, గుమ్మడి రైతు, దేవరబురుజు

వ్యాపారులు రావడం లేదు



నేను 50 కుంటల్లో రూ.22 వేలు పెట్టుబడి పెట్టి తీపి గుమ్మడి సాగు చేశాను. ఒక్కో కాయ 4 నుంచి 8 కేజీల బరువుతో దిగుబడి చాలా బాగా వచ్చింది. ఇదే సమయంలో ఇతర రాష్ట్రాల్లో కూడా దిగుబడులు రావడంతో డిమాండ్ పడిపోయింది., ఇరవై రోజుల నుంచి చూస్తున్నా కాయలు కొనడానికి వ్యాపారులే రావడం లేదు. దీంతో చేసేదేమీ లేక తోటను అలాగే వదిలేశా

\- గుమ్మడి రైతు, రామస్వామిరెడ్డి, బోరెడ్డివారికోట

ముదివేడు రికార్డింగ్ డ్యాన్సులపై ఎస్‌బీ విచారణకు ఆదేశం

- డ్యాన్సులకు వినియోగించిన ట్రాక్టర్ సీజ్



పోలీసులు సీజ్ చేసిన ట్రాక్టర్

కురబలకోట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పడమటి ప్రాంత మండలాల్లో ప్రసిద్ధి చెందిన ముదివేడు దండుమారెమ్మ జాతరలో జరిగిన అర్ధనగ్న నృత్యాలపై పూర్తిస్థాయిలో విచారణ చేయాలని ఎస్పీ స్పెషల్ బ్రాంచ్ పోలీసు అధికారుల ను ఆదేశించారు. ముదివేడు జాతరలో రికార్డింగ్ డ్యాన్సుల హోరు శీర్షికన ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. రికార్డింగ్ డ్యాన్సులకు సంబంధించి వీడియోలను పలువురు వాట్సాప్ ద్వారా ఎస్పీకి పంపించారు. కాగా మండల పరిధిలోని మట్లివారిపల్లె, నడింపల్లె, గోళ్ళపల్లె, తూపల్లె, పరదేశిపల్లె, కోనంగివారిపల్లె గ్రామాల్లో మహిళలు, హిజ్రాలతో విచ్చలవిడిగా డీజే సౌండ్స్ నడుమ అర్ధనగ్న నృత్యాలను నిర్వహించారు. అయితే, నామ మాత్రంగా ఒకటి, రెండు గ్రామాలకు చెందిన వాహనాల మీద మాత్రమే పోలీసులు కేసులు నమోదు చేసి చేతులు దులుపుకున్నారు. కాగా, శనివారం రికార్డింగ్ డాన్సులకు వినియోగించిన మరో ట్రాక్టర్‌ను సీజ్ చేయగా, వైసీపీకి చెందిన కొంతమంది నేతలు నిర్వాహకులపై కేసులు లేకుండా చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

మౌలా కా పహాడ్ దర్గాలో ఫాతెహా



ఇఫ్తార్ విందులో పెద్ద దర్గా గురువు ఆరిఫుల్లాహుస్సేనీ, దాసరిపల్లి జయచంద్రా రెడ్డి , దర్గా కమిటీ సభ్యులు తదితరులు

పెద్దమండ్యం, మార్చి22 (ఆంధ్రజ్యోతి) పెద్దమండ్యం మండలం కలిచెర్ల మౌలా కా పహాడ్ దర్గా లో శనివారం రంజాన్ 21వ ఉపవాస దినాన్ని పురస్కరించుకుని కడప అమీన్‌పీర్ పెద్ద దర్గా పీఠాధిపతి కెఎస్ఎస్ ఆరిఫుల్లా హుస్సేనీ ఫాతెహా నిర్వహించారు. ముందుగా దర్గాలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, తంబళ్లపల్లి టీడీపీ ఇన్‌చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి, టీడీపీ సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, రాహుల్‌రెడ్డి, టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, తహసీల్దార్ సయ్యద్ అహ్మద్‌తోపాటు పలువురు అధికారులు, కూటమి నేతలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మదనపల్లి డీఎస్పీ కొండయ్య నాయుడు ఆధ్వర్యంలో ఐదుగురు సీఐలు, 8 మంది ఎస్‌ఐలు, 77 మంది పోలీసులు బందోబస్తులో పాల్గొనట్లు ములకలచెరువు సీఐ లక్ష్మన్న తెలిపారు.

ఆర్‌ఎంపీలు ప్రథమ చికిత్సకే పరిమితం కావాలి




అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ చంద్రశేఖర్

పీలేరు, మార్చి 22(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందిస్తున్న ఆర్‌ఎంపీలు, పీఎంపీలు కేవలం ప్రథమ చికిత్సకే పరిమితవ్వాలని పీలేరు ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం పీలేరు నియోజకవర్గంలోని ఆర్‌ఎంపీలు, పీఎంపీలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో చాలా చోట్ల ఆర్‌ఎంపీలు, పీఎంపీలు ఎంబీబీఎస్ వైద్యుల్లా అన్ని రకాల జబ్బులకు వైద్యం చేస్తున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందన్నారు. ఆర్‌ఎంపీలు, పీఎంపీలు రోగులకు ప్రథమ చికిత్స అందించి సమీప పీహెచ్‌సీలు, ప్రభుత్వ ఆస్పత్రులకు రెఫర్ చేయాలన్నారు. అలా కాకుండా తమ పేర్ల ముందు డాక్టర్ అని పెట్టుకోవడం, నర్సింగ్ హోంలను నడపడం చట్టవిరుద్ధమన్నారు. జిల్లా డెమో అధికారి దేవశిరోమణి మాట్లాడుతూ చాలా మంది ఆర్‌ఎంపీలు, పీఎంపీలు రోగులకు సెలైన్లు ఎక్కించడం, కాన్పులు, అబార్షన్లు చేయడం, దీర్ఘకాలిక వ్యాధులకు కూడా వైద్యం చేస్తున్నారన్నారు. అటువంటి వారికి చట్టంపై అవగాహన కల్పించేందుకు సదస్సు ఏర్పాటు చేశామన్నారు. భవిష్యత్తులో అటువంటి పనులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కలికిరి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రథమ చికిత్స అందించే విధానాలు, అందుకు వాడాల్సిన మందుల మోతాదుల గురించి వివరించారు. పీలేరు అర్బన్ సీఐ యుగంధర్ మాట్లాడుతూ చట్టవిరుద్ధంగా ప్రవర్తించే ఆర్‌ఎంపీలు, పీఎంపీలపై నమోదయ్యే కేసుల గురించి తెలియజేశారు కార్యక్రమంలో తలపుల పీహెచ్‌సీ వైద్యాధికారి చంద్రశేఖర్ నాయక్, హెచ్‌ఈ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో పశు సంరక్షణ తప్పనిసరి

తంబళ్లపల్లె, మార్చి 22(ఆంధ్రజ్యోతి): వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున పశువుల సంరక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తంబళ్లపల్లె పశుసంవర్ధక శాఖ ఏడీ సుమిత్ర సూచించారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వేసవిలో పశువులు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందన్నారు. "ఉదయం 10 గంటల లోపు, సాయంత్రం 4 గంటలపైన మాత్రమే పశువులను మేతకు బయటకు వదలాలన్నారు. మిగిలిన సమయాల్లో చెట్ల కింద నీడలో కాని, చుట్టూ చెట్లు ఉండే పాకల్లో కట్టేసి మేపడం చాలా మంచిదన్నారు. పొదుగువాపు వ్యాధి రాకుండా పాకలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎండ ప్రభావంతో పశువుల్లో పాల దిగుబడి, వెన్న శాతం తగ్గే అవకాశం ఉందన్నారు. ఇందుకు ఆహారం అందించే విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పశువులకు తాగినంతమేరకు శుభ్రమైన నీరు అందుబాటులో పెట్టాలన్నారు. ఎక్కువ శక్తినిచ్చే ఆహారం పచ్చి గడ్డి, దాణాలో మినరల్ మిక్చర్ కలిపి ఇవ్వాలన్నారు. విటమిన్ 'ఎ' ఇంజక్షన్‌ను ఒక పశువుకు 1గ్రాము చొప్పున నెలలో 5 సార్లు ఇవ్వాలన్నారు. ఒకవేళ పశువులకు వడదెబ్బ తగిలితే వెంటనే చల్లని గాలి వీచే ప్రదేశంలోకి తీసుకెళ్లి పశు వైద్యులను సంప్రదించి ఆయన పర్యవేక్షణలో సెలైన్ పెట్టి చికిత్స అందించాలన్నారు. పశువులపైన చల్లని తడి బట్టలను కప్పాలన్నారు. సెప్టెంబరు మాసం వరకు సూచించిన జాగ్రత్తలను పాటించాలని ఏడీ తెలిపారు.

ప్రాణం తీసిన ఈత సరదా!



అనిల్ మృతదేహం

కలకడ, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ఈతకు వెళ్లిన ఓ యువకుడు నీటిలో మునిగి మృతి చెందాడు. ఎస్‌ఐ రామాంజనేయులు తెలిపిన వివరాల మేరకు.. సంబేపల్లి మండలం శెట్టిపల్లి పంచాయతీ కొత్త మాదిగపల్లికి చెందిన అనిల్ (20) శనివారం తన స్నేహితులతో కలిసి మండల పరిధిలోని ఝరికోనలో ఈదులాడుతూ నీటిలో మునిగి పోయాడు. అతని స్నేహితులు మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించినట్లు సమాచారం అందడంతో, పోలీసులు అక్కడికి వెళ్లి మృత దేహాన్ని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్‌ఐ వివరించారు. కాగా యువకుడి మృతిపై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.


గ్యాస్ సిలిండర్ పేలి.. టీ దుకాణం ధ్వంసం



చికిత్స పొందుతున్న కృష్ణయ్య

కురబలకోట/మదనపల్లె, మార్చి 22(ఆంధ్రజ్యోతి): గ్యాస్‌సిలిండర్ పేలి టీ దుకాణం ధ్వంసం కావడంతో పాటుగా దుకాణ యజమాని తీవ్రంగా గాయపడ్డాడు. మండలంలోని అంగళ్లు బస్టాండ్ సమీపంలో కృష్ణయ్య(52) టీ దుకాణాన్ని నిర్వహిస్తుంటాడు. శనివారం ఉదయం టీ పెట్టేందుకు గ్యాస్ స్టౌ వెలిగిస్తుండగా, సిలిండర్ పేలింది. దీంతో తీవ్రంగా గాయపడ్డ ఆయనను 108 సాయంతో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతికి రెఫర్ చేశారు. తంబళ్ళపల్లె నియోజకవర్గ టీడీపీ కో ఆర్డినేటర్ మల్లికార్జుననాయుడు పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. రాజంపేట పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు సురేంద్రయాదవ్ పరామర్శించాడు.

సీసీ కెమెరాల నిఘాతో నగదు రికవరీ



బాధితురాలికి నగదు అందజేస్తున్న పోలీసులు

రాయచోటిటౌన్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): రాయచోటికి చెందిన ఒక మహిళ ఆసుపత్రిలో తన పర్సు పోగొట్టుకొని శనివారం పోలీస్‌స్టేషన్‌కు రాగా, సురేంద్ర అనే కాని స్టేబుల్ సీసీ కెమెరాలు పరిశీలించి ఆమె పోగొట్టుకున్న నగదును రికవరీ చేశారు. ఈ సందర్భంగా సీఐ బీవీ చలపతి మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలందరూ తమ నివాసాలవద్ద సీసీ కెమెరాలు అమర్చుకుంటే అవి మీకు, మీ చుట్టుపక్కల వారికి భద్రత కల్పిస్తాయన్నారు. దుకాణదారులు, షాపుల యజమానులు, తదితరులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

కొబ్బరి చెట్లపై పిడుగులు



పిడుగుపాటుతో మండుతున్న కొబ్బరి చెట్టు

రామసముద్రం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): రామసముద్రం మండలం చెంబకూరులో శనివారం సాయంత్రం పొలంలో ఉన్న కొబ్బరిచెట్టుపై పిడుగు పడింది. చెట్టుపూర్తిగా కాలిపోయింది. దీనితో ఇంటిలోని వారు భయభ్రాంతులకు గురయ్యారు. ఎవరికి అపాయం కలుగలేదు. మండలంలో ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి వర్షం కురిసింది.

పెద్దతిప్పసముద్రం: మండలంలోని రంగసముద్రంలో శనివారం సాయంత్రం భారీ ఉరుములు, మెరుపులు సంభవించాయి. విద్యుత్ ఉపకేంద్రం సమీపంలో ఉన్న బొక్కసం శివయ్య పంటపొలాల్లోని కొబ్బరిచెట్టు మీద పిడుగుపడడంతో పాక్షికంగా కాలిపోయింది. ఆ ప్రదేశంలో జనసంచారం లేకపోవడంతో ఎవరికీ ఎటువంటి ప్రమాదం లేదని గ్రామస్తులు తెలిపారు.

మంటల్లో పడి ఒకరి మృతి



చిన్నసుబ్బయ్య మృతదేహం

రామాపురం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో కొండ కు నిప్పంటించబోయిన ఓ వ్యక్తి ఒంటికి మంటలంటుకుని మృతి చెందాడు. ఏఎస్‌ఐ వెంకటరమణ కథనం మేరకు.. మండలంలోని నల్లగుట్టపల్లి బీసీ కాలనీకి చెందిన గంప చిన్న సుబ్బయ్య (55) శుక్రవారం సాయంత్రం గుట్టకు నిప్పంటించేందుకని పొలం వద్దకు వెళ్లాడు. రాత్రయినా అతను తిరిగి ఇంటికి వెళ్లలేదు. కాగా, శనివారం ఉదయం కాలిపోయిన స్థితిలో ఉన్న అతని మృత దేహాన్ని గొర్రెల కాపరులు గుర్తించారు. వారు సమాచారం అందించడంతో భార్య సుబ్బమ్మ అక్కడికి వెళ్లి మృతి చెందింది తన భర్తగా గుర్తించి రామాపురం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి, మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. సుబ్బయ్య ఒక కొడుకు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కాగా, మద్యం మత్తు కారణంగానే మంటలంటుకుని అతను మృతి చెందినట్లు పోలీసులు, స్థానికులు భావిస్తున్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ తెలిపారు.

ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య



లత మృతదేహం

మదనపల్లె అర్బన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వివాహిత ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తాలూకా సీఐ కళా వెంకటరమణ తెలిపారు. వలసపల్లె గ్రామం దిగువ కృష్ణాపురానికి చెందిన గణేష్ ప్రైవేటు వాహనాలకు డ్రై వర్‌గా పని చేస్తుంటాడు. 22 ఏళ్ల క్రితం కర్ణాటక రాష్ట్రం, కోలార్ జిల్లా ములబాగల్‌కు చెందిన లత(38)ను ప్రేమ వివాహం చేసుకున్నాడు. కాగా, తల్లిదండ్రులు చనిపోవడంతో ముళబాగిలులో ఒంటరిగా ఉన్న తన అక్క కూతురును ఇంటికి తీసుకురావాలని శుక్రవారం రాత్రి లత భర్తను కోరగా, తనకు సమయం కుదరలేదని సమాధానమిచ్చాడు. దీంతో క్షణికావేశంతో చీరతో ఇంట్లోని కమ్మీకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తాలూకా పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు సీఐ తెలిపారు.

కుక్కల బారినుంచి జింకను కాపాడిన యువకులు



కుక్కలదాడిలో గాయపడిన జింక

నందలూరు,మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ఓ జింకను కుక్కల బారి నుంచి స్థానికులు రక్షించారు. మండలంలోని నేషనల్ హైవే బైపాస్ పక్కన ఉన్న వరి పొలాల్లో శనివారం జింకను కుక్కలు తరుముతున్న విషయం కొంతమంది యువకులు గుర్తించారు. వెంటనే దానిని కాపాడి స్థానిక పోలీసుస్టేషన్‌కు, అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు జింకను స్వాధీనం చేసుకుని అటవీశాఖ అధికారులకు అప్పగించారు. గొల్లపల్లెకు చెందిన యువకులు బడే తిమ్మయ్య, పవన్‌కుమార్, కొండయ్య, నందకుమార్, షమీవుల్లాలను స్థానికులు అభినందించారు.

హార్డ్‌వేర్ దుకాణంలో చోరీ

కురబలకోట, మార్చి 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని చేనేతనగర్‌లోని హార్డ్‌వేర్ దుకాణంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. మండలంలోని అంగళ్లుకు చెందిన నవాజ్ హార్డ్‌వేర్ దుకాణం పైకప్పు రేకులను కత్తిరించి లోనికి ప్రవేశించిన దుండగుడు రూ.25వేలు నగదు, కంప్యూటర్ మానిటర్‌ను ఎత్తుకెళ్ళాడు. ఈ చోరీకి సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు ముదివేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్టీ గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

రాయచోటి(కలెక్టరేట్), మార్చి22(ఆంధ్రజ్యోతి): ఎస్టీ గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్టీ ట్రైబల్ వెల్ఫేర్ ఇన్‌చార్జి ఏడీ సురేశ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయచోటి, కేవీపల్లి, పీలేరుల్లో ఉన్న ఎస్టీ గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి 5, 6, 7, 9 తరగతుల విద్యార్థులకు పరీక్ష నిర్వహిస్తామని, అందులో అర్హత సాధించిన విద్యార్థులకు మాత్రమే సీట్లు కేటాయిసామని తెలిపారు. రాయచోటి పాఠశాలలో 5వ తరగతికి 80 సీట్లు, 6వ తరగతి 39 సీట్లు, 7 తరగతికి 6 సీట్లు, కేవీపల్లి ఎస్టీ గురుకులంలో, పీలేరు గురుకుల పాఠశాలలో 5వ తరగతికి 80, 6వ తరగతికి 64, 7వ తరగతికి 55, 8వ తరగతికి 46, 9వ తరగతికి 46 సీట్లు ఉన్నాయని వివరించారు. పాత జిల్లాలోని విద్యార్థులు కూడా ఆన్‌లైన్ ద్వారా ఈనెల 25 లోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు ఈ 9441146908, 7382264994 నంబర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

కస్తూరిబా బాలికా విద్యాలయంలో..

సిద్దవటం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : కడప జిల్లాలోని 17 మండలాల్లో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో ప్రవేశానికి అర్హులైన విద్యార్థినుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా సమగ్ర శిక్ష అకాడమీ మానిటరింగ్ అధికారి వీరేంద్ర తెలిపారు. శనివారం ఆయన సిద్దవటంలో మాట్లాడుతూ జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి నిత్యానందరాజు ఆదేశాల మేరకు కేజీబీవీలో 6 నుంచి ఇంటర్ వరకు చదివేందుకు అర్హులైన బాలికలు ఈనెల 22 నుంచి ఏప్రిల్ 12వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వంద శాతం సీట్ల భర్తీ కోసం ఎంఈవోలు, పాఠశాల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు సమష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు.

విశ్వవిద్యాలయం తల్లిలాంటిది

- వైవీయూ వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు

కడప ఎడ్యుకేషన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): విశ్వవిద్యాలయం తల్లిలాంటిదని వైవీయూ వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు అన్నారు. శనివారం సాయంత్రం విశ్వవిద్యాలయంలోని తాళ్లపాక అన్నమాచార్య సెనేట్ హాల్లో ఆచార్యులు, సహాయ ఆచార్యులతో ఆయన సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రఘునాథరెడ్డి, ఆచార్యులు, సహ, సహాయ ఆచార్యులు పాల్గొన్నారు.

మైనర్లకు బైక్ ఇస్తే తల్లిదండ్రులే బాధ్యులు

పులివెందుల రూరల్,మార్చి 22 (ఆంధ్రజ్యోత): మైనర్లకు బైక్ ఇస్తే తల్లిదండ్రులను బాధ్యులుగా చేర్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సీఐ హాజీవలి హెచ్చరించారు. శనివారం పట్టణంలో ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ ఆదేశాలతో డీఎస్పీ మురళినాయక్ ఉత్తర్వులపై స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. పట్టణంలో మైనర్లు నడుపుతున్న వాహనాలను సీజ్ చేశారు. వారి తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. నూతన చట్టాల గురించి వివరించారు.

ఇడుపులపాయలో వర్షం



ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో కురుస్తున్న వర్షం

వేంపల్లె, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): కొద్ది రోజులుగా ఎండలు మండుతున్నాయి. వేసవి తాపం రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం 2.40 గంటల సమయంలో హఠాత్తుగా ఆకాశం మేఘావృతమై వాతావరణం చల్లబడింది. ట్రిపుల్‌ఐటీ చుట్టుపక్కల జల్లులు కురిశాయి. ఇడుపులపాయ కొండలు మేఘావృతం అయి కనిపించాయి. సుమారు పది నిమిషాల పాటు వర్షం కురవడంతో విద్యార్థులు, ఉద్యోగులు వర్షంలో తడుస్తూ కేరింతలు కొట్టారు. పది నిమిషాల తర్వాత వాతావరణం యథాస్థితికి చేరుకుంది.



ఆంధ్రజ్యోతి నిర్వహించిన కార్ అండ్ బైక్ రేస్ లక్కీడ్రాలో ద్వితీయ, తృతీయ విజేతలను ఎంపిక చేస్తున్న హరిప్రసాద్, తుంగా రమణయ్య

ఆంధ్రజ్యోతి లక్కీడ్రా విజేతలు వీరే..

మొదటి బహుమతి	
గిద్దలూరు తన్మయి, ప్రొద్దుటూరు	8374863607
రెండో బహుమతి	
ఎం.వి.శ్రీనాథ్, వేంపల్లి	8008405406
మూడో బహుమతి	
ఎస్.భవాని, బద్వేల్	8688605619
కన్సోలేషన్ బహుమతులు	
1) ఎం.రంగనాయకులు, కడప	9705632285
2) యు. వేదవ్యాస, రాజంపేట	9703519147
3) వి.శ్రీనివాసులు, రాయచోటి	7780697912
4) ఆర్. ఉమాదేవి, కడప	7780515748
5) ఎం. ఆకాశ్, కడప	9000873473
6) ఎస్. ప్రాప్తి, కడప	7207203698
7) వి.నాగేంద్ర, సిద్దవటం	9177032658
8) వైవీఎస్ శివప్రసాద్, కడప	9949838496
9) ఎ.సుజాత, కడప	9154448118
10) జె.సునీల్‌కుమార్, పోరుమామిళ్ల	9849937577
11) వి.నాగభూషణం, కడప	7981812106
12) ఎం.నాగలక్ష్మి, రామాపురం	8074137108
13) పూల ప్రమీళ, చక్రాయపేట	9347116852
14) ఎన్.ఉమామహేశ్వర్, లక్కిరెడ్డిపల్లె	9949564682
15) పి. కవిత, వేంపల్లి	6302656629
16) ఎన్.వి.రమణ, కడప	8500026226
17) మధుసూదన్, కమలాపురం	9959513937
18) ఎం.మూక్తిత, కడప	9989233432
19) సి.మహమ్మద్‌రఫి, కమలాపురం	9912870201
20) సి. ఆదిలక్ష్మి, వేముల	9618915805
21) ఆర్.శివకుమార్, కడప	8464027375
22) గూడూరు రామమూర్తి, కడప	8333021405
23) పి. మహేష్ కుమార్, కడప	9949192922
24) వి.ఎల్.కిషోర్‌కుమార్‌రెడ్డి, కడప	9441636160
25) కె.రాజేశ్వరి, కడప	9849401992
26) ఎస్.రమేష్‌బాబు, కడప	9618942369
27) పి.చంద్రశేఖర్, జమ్మలమడుగు	9703838148
28) జె. తారకరామ, కడప	9000288884
29) బాబు, కమలాపురం	9701724588
30) జి. లక్ష్మణ్, కడప	7997992717
31) శ్రీకాంత్, కమలాపురం	8498886636
32) కె.వెంకటరమణ, యర్రగుంట్ల	9705495108
33) పి.మహాలక్ష్మి, మాధవరం	7671835359
34) దామోదర్‌రెడ్డి, కమలాపురం	6305638157
35) పి.హరిప్రసాద్, జమ్మలమడుగు	9966709390
36) వి. తేజ, ఎన్.ఆర్.పల్లె	9912633015
37) ఎన్.విజయలక్ష్మి, కడప	8341077048
38) ఆర్.హరిత, కడప	9494237418
39) జె.గంగాదేవి, ప్రొద్దుటూరు	9581818259
40) కె.భాస్కర్‌రెడ్డి, సిద్దవటం	9502744931
41) జె. కుళ్ళాయమ్మ, మైదుకూరు	7680984978
42) ఎస్.మహబూబ్ హుస్సేన్, పోరుమామిళ్ల	9441761348
43) ఎం.భూతేశ్వర్, మైదుకూరు	9440280716
44) కె.అలివేలమ్మ, ముద్దనూరు	9666953997
45) ఎస్. కరుణశ్రీ, కడప	9951564823
46) ఎన్. రత్నమ్మ, ప్రొద్దుటూరు	9701281797
47) సి.వరకుమార్, కడప	9441739846
48) బి.లక్ష్మీదేవి, ప్రొద్దుటూరు	9491360164
49) కె.సుమన్, కమలాపురం	9849996355
50) ఎస్.మహమ్మద్ ఆషం, పోరుమామిళ్ల	9491426068
51) మూర్తి నరసింహులు, కడప	9490008935
52) ఎం.నయాముల్లా, చెన్నూరు	8500231272
53) ఎం.అమీర్‌బాష, వనిపెంట	9908764493
54) డి.మాన్విక, ముద్దనూరు	9032398630
55) ఎ.భారతి, జమ్మలమడుగు	9247336615
56) ఎం.వెంకటరాజేశ్వరి, ప్రొద్దుటూరు	9441000724
57) శ్రీపెంచల ట్రేడర్స్, రైల్వేకోడూరు	9985635112
58) జింకా శ్రీలక్ష్మి, కడప	7569911558
59) బి.లక్ష్మిచెన్నకేశవ, ప్రొద్దుటూరు	7013041486
60) ఆవుల మహమ్మద్ రఫీ, టి.ప్రొద్దుటూరు	9110740959
61) ఎం. హరేంద్రారెడ్డి, ప్రొద్దుటూరు	6380221278
62) పాణ్యం రిహాన్‌నిశ్చయ, కలసపాడు	8341113840
63) టి.ఎస్.బాబాపక్రుద్దీన్, ముద్దనూరు	9010323166
64) కె. మల్లికార్జునరెడ్డి, కడప	9440232689
65) టి. కవిత, ప్రొద్దుటూరు	8106927243
66) కె.వెంకటదుర్గ, కడప	8639613938
67) జిగిలేటి రత్నమ్మ, మైదుకూరు	8008186605
68) కె.శ్యామ్‌లీలాకృష్ణ, కడప	9059527153
69) ఆర్.నాగమణెమ్మ, జమ్మలమడుగు	7416693008
70) జి.బాలకుమార్, చెన్నూరు	8328189309
71) కె.వెంకటేశ్వర్లు, రాజంపేట	9441739026
72) ఎ.జగన్నాథం, ప్రొద్దుటూరు	8143944924
73) కె.ఎ.ప్రసాద్‌రెడ్డి, చిన్నకొమెర్ల	7842623565
74) జి.రంగయ్య, జమ్మలమడుగు	8978663906
75) ఏ.ఉష, కడప	7396827983
76) ఒన్నూరు లక్ష్మియువరాజ్, పోరుమామిళ్ల	9550939831
77) ఇ. వెంకటేష్, బద్వేల్	9440622815
78) బి.శ్రీను, కమలాపురం	9398047021
79) గాజుల పీరయ్య, కడప	8297237121
80) సూర్యకృష్ణయ్య, దువ్వూరు	7386750646
81) వై.శివదుర్గాదేవి, పులివెందుల	9030204532
82) జి.సత్యనారాయణ, కడప	9052032443
83) కె.కృష్ణమూర్తి, కడప	9440678576
84) ఎల్. కృష్ణచైతన్యరెడ్డి, రాయచోటి	9951813262
85) కె.కొండయ్య, వేపరాల	9492371189
86) టి.లక్ష్మీదేవి, కడప	9966624720
87) పి.నాగేశ్వరరావు, కడప	9394044477
88) కె.లక్ష్మినరసయ్య, యర్రగుంట్ల	9490606297
89) పి.సుబ్బలక్షుమ్మ, దువ్వూరు	9985312340
90) ఇ.పార్వతి, చిన్నమాచుపల్లి	9550323490
91) సి.కృష్ణకుమారి, ప్రొద్దుటూరు	9493352409
92) బి.పుల్లయ్య, మైదుకూరు	9885576626
93) ఎం.లక్షుమ్మ, చాపాడు	8008085417
94) బి.సుబ్బారాయుడు, సిద్దవటం	8142308345
95) ఎస్.గురువయ్య, బి.మఠం	8106122101
96) వై.శ్రీనివాసులు, కడప	9398900341
97) ఎస్.గంగాధర్, సి.కె.దిన్నె	8374710727
98) కె.నాగసుప్రజ, కడప	6300235069
99) ఆర్.సునీల్‌కుమార్, కమలాపురం	9666463248
100) టి. అశోక్‌కుమార్, కడప	9949253622

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే.. భారీ మూల్యం చెల్లించాల్సిందే

● సెల్‌ఫోను డ్రైవింగ్, నో డ్రైవింగ్ లైసెన్స్‌కు రూ.10వేలు ● మైనర్లు డ్రైవింగ్ చేస్తే.. కౌన్సెలింగ్‌తో పాటు జరిమానా



కడప క్రైం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగు తున్నాయి. ఈ ప్రమాదాల్లో పెద్ద చిన్న తేడా లేకుండా ప్రాణాలు కోల్పోతున్నారు. ముఖ్యంగా యువత ఎక్కువగా ప్రమాదాల్లో మృత్యువాత పడుతూ కన్న తల్లిదండ్రులకు కడుపు కోత మిగిలిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన నిబంధనలు అమలు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా రోడ్డు నిబంధనలు పాటించని వారికి ఈ నెల 1వ తేదీ నుంచే భారీగా జరిమానాలు విధించేందుకు నిర్ణయించిది. దీనిపై రవాణాశాఖ ఆధ్వర్యంలో వాహనదారులందరికీ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. అలాగే ఫ్లెక్సీల ద్వారా ఆటోలకు స్టిక్కర్లు అతికించి అవగాహన కల్పిస్తున్నారు. ప్రస్తుతానికి హెల్మెట్, రాంగ్ పార్కింగ్, సెల్‌ఫోను డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్‌లకు సంబంధించి ఇప్పటి వరకు విధిస్తున్న జరిమానాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఇకపై ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనదారుడు భారీ మూల్యం చెల్లించు కోవాల్సిందే. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో ఎన్‌ఫోర్స్‌మెంటు రంగంలోకి దిగనుంది. కేంద్రప్రభుత్వం ఆమోదించిన కొత్త మోటరు వెహికల్ చట్టం రూపొందించిన జరిమానాలను అమలు చేయడానికి సిద్ధమవుతున్నారు.

రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మారుద్దాం...



కడప క్రైం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాను రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ పోలీసుశాఖకు సహ కరించాలని జిల్లా ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ ప్రజలకు సూచించారు. శనివారం స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నిబంధనలు, ఎంవీ యాక్ట్ ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. హెల్మెట్, సీటుబెల్టు ధరించి ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. గ్రామాల సందర్శన సమయంలో నిర్వహించే గ్రామ సభల్లో రోడ్డుభద్రతపై ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

నిబంధనలు పాటించకపోతే..

కొంత మంది యువత స్పోర్ట్స్ బైకులతో రోడ్లపై ఇష్టానుసారంగా వేగంగా నడుపుతున్నారు. వీరు ప్రమాదాలకు గురి కావడమే కాకుండా ఎదుటి వారి ప్రాణాలను బలిగొంటున్నారు. ఇలాంటి వారిని గుర్తించి ఒకేసారి రూ.10వేలు జరిమానా విధించనున్నారు.

● డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనం నడిపితే రూ.5వేల నుంచి 10వేల వరకు జరిమానా తప్పదు.

● హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపితే రూ.వెయ్యి, ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ లేకుండా నడిపితే మొదటిసారి రూ.2వేలు, రెండోసారి పట్టుబడితే రూ.4వేలు జరిమానా తప్పదు.

● పొల్యూషన్ ధ్రువపత్రం లేకుంటే రూ.1500, వాహన డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోను వాడితే రూ.1500 మొదటిసారి, రెండోసారి రూ.10వేలు జరిమానా తప్పదు.

● ఆటోడ్రైవర్లు యూనిఫాం లేకుండా మొదటిసారి అయితే రూ.150, రెండోసారి అయితే రూ.300 తప్పదు.

● సీటు బెల్టు ధరించకుండా వాహనం నడిపితే డ్రైవరుకు రూ.వెయ్యి, ప్రయాణికుడికి మరో వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తారు.

● వాహనాలు రిజిస్ట్రేషన్ లేకున్నా, ఫిట్‌నెస్ లేకండా వాహనం నడిపితే రూ.2వేలు మొదటిసారి, రూ.5వేలు రెండోసారి జరిమానా తప్పదు. త్రిబుల్ రైడింగ్‌కు రూ.వెయ్యి జరిమానా తప్పదు అంటూ... పెరిగిన చార్జీలకు సంబంధించి సమాచారం వాహనదారులకు కడప ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పిస్తూ వస్తున్నారు.

మార్పు వచ్చేనా.

వాహనదారుడు ట్రాఫిక్ నియమాలు తెలిసినప్పటికీ కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కొంతమంది తల్లిదండ్రులు మైనర్లు అయిన వారి బిడ్డలకు వాహనాలు ఇస్తు న్నారు. ఒక వేళ పోలీసులు పట్టుకున్నా మైనరే కాబట్టి కౌన్సెలింగ్ చేస్తూ వస్తున్నారు. ఇకపై అలా కాకుండా మైనర్లు పట్టుబడితే మొదట కౌన్సెలింగ్, తరువాత కేసులు నమోదు చేయనున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం.



కొత్త జరిమానాలపై ప్రతి వాహనదారుడికి అవగాహన కల్పించే లా ఫ్లెక్సీలను, ఆటోకు స్టిక్కర్లను అతికిస్తున్నాం. కొన్ని సర్కిళ్లలో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రస్తుతం నిబంధనలు పాటించని వారికి కొత్త జరిమానాలు వేయకుండా అవగాహన కల్పిస్తున్నాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలో కొత్త జరిమానాలు వేయనున్నాం. వాహనదారులతో పాటు వారి కుటుంబ సభ్యులకు అవగాహనకల్పిస్తూ పోలీసులకు సహకరించాలని కోరుతున్నాం.

-జావేద్, కడప ట్రాఫిక్ సీఐ

మండలిలో కడప జిల్లా సమస్యలపై ప్రజాగళం

● ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి



శాసన మండలిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి (ఫైల్)

కడప ఎడ్యుకేషన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): శాసన మండలి సమావేశంలో కడప జిల్లా సమస్యలపై ప్రజల పక్షాన ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి ప్రజాగళమయ్యారు. పలు సమస్యలపై సభలో ప్రస్తావించి... ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని కోరారు. ప్రధానంగా కడప రేణిగుంట గ్రీన్ ఫీల్డ్ హైవే పనులను రెండేళ్ల క్రితం కేంద్ర మంత్రి ప్రారంభించినప్పటికీ ఇంత వరకు కొన్ని ప్రాంతాలలో అటవీశాఖ అనుమతులు లేవని ప్రారంభించ లేదన్నారు. వెంటనే పనులు ప్రారంభించి రోడ్డును త్వరితగతిన పూర్తిచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకు రోడ్లు, భవనాలశాఖ మంత్రి జనార్ధనరెడ్డి కేంద్ర ప్రభుత్వంతో చర్చించి త్వరలో పనులు ప్రారంభిసామని తెలిపారని వివరించారు. అలాగే కడప పట్టణంలో సీపీ బ్రౌన్ లైబ్రరీకి సంబంధించి గత ప్రభుత్వంలో అదనపు గదుల నిర్మాణం కోసం రూ.6.80కోట్లు మంజూరయ్యాయన్నారు. అధికారులు పనులు ప్రారంభించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారని.. వెంటనే ఆ పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఒంటిమిట్టను టూరిజం కేంద్రంగా మార్చి అక్కడున్న చెరువులో బోట్లను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే కడప సుందరీకరణలో భాగంగా బుగ్గవంక వాల్ వెంబడి 8కిలోమీటర్ల రోడ్డు వేయాల్సి ఉన్నప్పటికి ఇప్పటికి 3కిలోమీటర్లు మాత్రమే పూర్తయిందని మిగిలిన 5 కిలోమీటర్లు త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. అలాగే కమలాపురం-కడప మధ్యలో ఉన్న పాపాఘ్ని నదిపై నిర్మించిన కొత్త వంతెన నిర్మాణం కొంత భాగం పెండింగ్ ఉందని.. త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చెల్లిస్తామని చెప్పినా.. 9నెలలు కాలం గడుస్తున్నప్పటికి ఇవ్వలేదన్నారు. 12వ పీఆర్సీని ప్రకటించాల్సిందిగా కోరారు. ఉద్యోగస్తులకు, పోలీసులకు ఇవ్వాల్సిన డీఏ, ఐఆర్ మరియు జీపీఎఫ్‌ల బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. సామాజిక సమస్యలపై ప్రైవేటు, ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలపై ప్రస్తావించినట్లు తెలిపారు.

రాయలసీమ గ్రామీణ జీవితాన్ని పాలగిరి కథలు ఆవిష్కరించాయి

● నల్లరేగడి నేలల్లో కథల సంపుటి ఆవిష్కరణ సభలో వక్తలు



నల్లరేగడి నేలల్లో కథల సంపుటిని ఆవిష్కరిస్తున్న రచయితలు ప్రముఖులు

ప్రొద్దుటూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): రాయలసీమ గ్రామీణ జీవితాన్ని పాలగిరి విశ్వప్రసాద్ కథలు ఆవిష్కరించాయని కథా రచయితలు సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి, వేంపల్లి షరీఫ్‌లు కొనియాడారు. చికాగో సాహితీ మిత్రుల ఆధ్వర్యంలో ప్రముఖ కథా రచయిత దాదాహయాత్ అధ్యక్షతన స్థానిక వసంతపేటలోని తొగవీరక్షత్రియ కల్యాణ మండపంలో పాలగిరి విశ్వప్రసాద్ రచించిన నల్లరేగడి నేలల్లో అనే కథ సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ఈ కథలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాయలసీమలో ముఖ్యంగా కడప జిల్లాలోని పెన్నానదీ తీరంలోని గ్రామీణ జీవితాలను కథలుగా అక్షరీకరించారన్నారు. ప్రధానంగా విశ్వప్రసాద్ తన కథల్లో పాత్రలను సజీవంగా ఉంచేలా చూస్తారన్నారు. కథల్లో ఆయన వాడిన కడప జిల్లా పెన్నాతీరాన వున్న గ్రామీణ ప్రజల భాషా నుడికారాన్ని అద్భుతంగా పట్టుకున్నారన్నారు. ఆయన రాసిన చుక్కపొడిచింది కథ ఎప్పటికి గుర్తుండిపోతుందన్నారు. చరిత్రలో గొప్ప కథలుగా చెప్పుకున్నవన్నీ స్త్రీల జీవితాలే అయివుంటాయన్నారు. విశ్వప్రసాద్ కూడా స్త్రీల జీవితాలను చాలా లోతుగా పరిశీలించి రాశారన్నారు. రాయలసీమ నుంచి కథలు రాస్తే ప్రచురించని దశనుంచి ఆధునిక కథా సాహిత్యానికి రాయలసీమ కథలే ప్రాధాన్యతను సంతరించుకున్నాయన్నారు. సమావేశంలో మెట్టుపల్లి జయదేవ్, కథా రచయిత కుప్పిరెడ్డి పద్మనాభరెడ్డి, శతావధాని నరాల రామారెడ్డి, కవి బసవరాజు, వేణుగోపాల్, చంద్రమౌళీశ్వరరెడ్డి, రవిశంకర్‌రెడ్డి, రామ య్య, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులను నమ్మించి.. చోరీలకు పాల్పడే దొంగ అరెస్టు

ఎర్రగుంట్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): వృద్ధులను నమ్మించి దొంగతనాలకు పాల్పడుతున్న దొంగను శనివారం పోలీసులు అరెస్టు చేశారు. ఎర్రగుంట్ల అర్బన్ సీఐ నరేష్ బాబు వివరాల మేరకు.. ఖాజీపేటకు చెందిన ఖాసీంపీరా మట్కా, క్రికెట్ బెట్టింగులు ఆడుతూ అప్పులపాలయ్యాడు. అప్పులిచ్చిన వారు ఒత్తిడి ఎక్కువ కావడంతో.. ముసలివారిని నమ్మించి బంగారు చోరీచేసేవాడు. ఈ నేపథ్యంలో మార్చి 9వ తేదీ చిన్నమాచుపల్లెకు చెందిన మహబూబ్‌బీ అనే వృద్ధురాలితో మీ కోడలు బంధువునంటూ నమ్మించి చేతిలోని ఉంగరం చోరీ చేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శనివారం ఎర్రగుంట్ల ఎస్‌బీఐ వద్ద దొంగను అరెస్టు చేసి.. కోర్టుకు హాజరు పరచినట్లు సీఐ తెలిపారు.

హాకీకోచ్‌పై దాడి.. కేసు నమోదు

పులివెందుల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): పులివెందుల హాకీ అకాడమీలో కోచ్‌గా పనిచేస్తున్న రవిపై స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఇన్‌చార్జి శేఖర్ దాడి చేశారు. ఈ మేరకు అర్బన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు సీఐ నరసింహులు పేర్కొ న్నారు. వివరాల మేరకు... హాకీ గ్రౌండ్‌లో శిక్షణ ముగిసిన అనంతరం విద్యార్థులను ఇంటికి తీసుకెళ్లేందుకు కొందరు తల్లిదండ్రులు అక్కడకు వచ్చారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోకి ఎందుకు పేరెంట్స్‌ను రానిచ్చావని రవిపై శేఖర్ చిందు లేశాడు. దీంతో రవి పేరెంట్స్ శిక్షణ ఎలా ఉందని అడిగి తెలుసుకునేందుకు వచ్చారని సమాధానమిచ్చారు. అక్కడ నుంచి రవి పైఅధికారులకు విషయాన్ని వివరించారు. ఇంతలో శేఖర్ అక్కడకు వచ్చి పక్కనే ఉన్న హాకీస్టిక్‌తో రవిపై దాడి చేసి చేతిపై, కాలిపై బ్యాట్‌తో కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు. శేఖర్‌కు 41 నోటీసు అందించి విచారించి అరెస్టు చేసినట్లు తెలిపారు.

చెట్టుపై పిడుగు... చెలరేగిన మంటలు



ముద్దనూరు మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మండలంలో శనివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో అకాల వర్షం పడింది. సాయంత్రం 4గంటల నుంచి భారీగా ఉరుములు, మెరుపులతో తేలికపాటి వర్షం కురిసింది. దీంతో రోడ్ల పై వర్షపు నీళ్లు ప్రవహించాయి. కాగా చింతకుంట గ్రామంలో పొలాలలోని టెంకాయ చెట్టుపై పిడిగు పడటంతో మంటలు చెలరేగాయి. అయితే ఆ సమయంలో అక్కడ ఎవ్వరూ లేకపో వడంతో ఎటువంటి ప్రమాదం జరుగలేదు.

వైవీయూ వసతిగృహాల తనిఖీ

కడప ఎడ్యుకేషన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): యోగివేమన విశ్వవిద్యాలయం వసతి గృహాలను ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు శనివారం మధ్యాహ్నం అకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల డైనింగ్ హాల్, కిచెన్, ఆహార పదార్థాల తయారీని ప్రత్యక్షంగా పరిశీలించారు. భోజనం, కూరలు రుచికరంగా ఉన్నాయా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపల్ రఘునాథ్‌రెడ్డితో కలిసి భోజనం తిని సంతృప్తి వ్యక్తం చేశారు. కిచెన్ నిర్వహణ అత్యంత పరిశుభ్రంగా ఉండాలని సిబ్బందికి ఆదేశించారు.

ఇంటాక్ జాతీయ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడిగా చిన్నపరెడ్డి



ఇంటాక్ నూతన చైర్మన్, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడిని అభినందిస్తున్న పూర్వ చైర్మన్ గుప్త

కడప ఎడ్యుకేషన్, మార్చి 22: భారతీయ జాతీయ కళా సంస్కృతి వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) జాతీయ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడిగా కడప ఇంటాక్ చాప్టర్ కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి ఎన్నికయ్యారు. ఈనెల 21న న్యూఢిల్లీలోని లోది ఎస్టేట్‌లో ఓట్ల లెక్కింపు జరిగింది. ఇదు లో చిన్నపరెడ్డికి మంచి మెజార్టీ లభించడంతో ఆయనను ఇంటాక్ జాతీయ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికల అధికారులు ప్రకటించారు. విభజన అనంతరం ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి జాతీయ గవర్నింగ్ కౌన్సిల్‌కు తెలు గు వ్యక్తి సభ్యుడిగా ఎన్నిక కావడం ఇదే తొలిసారి కావడం విశేషం.

జాతీయ డ్రైవర్ల కమిషన్ ఏర్పాటు చేయాలి

కడప మారుతీనగర్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): డ్రైవర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జాతీయ డ్రైవర్ల కమిషన్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఆల్ ఇండియా సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అన్వర్‌బాష, కార్యదర్శి మహ్మద్‌బాష కేంద్రప్రభుత్వాన్ని కోరారు. డ్రైవర్ల భవిష్యత్తు కోసం ఆల్ ఇండియా సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం న్యూ ఢిల్లీలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాటాడుతూ దేశవ్యాప్తంగా కుటుంబ పోషణ నిమిత్తం పలు వాహనాల డ్రైవర్లు పొట్ట చేతపట్టుకుని రోడ్లపై వాహనాలు నడుపుతున్నారన్నారు. వారంతా తిరిగి సురక్షితంగా ఇంటికి చేరతారనే గ్యారంటీలేని జీవితాలను గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్ల కుటుంబాల పోషణకు వీలుగా ప్రత్యేకంగా జాతీయస్థాయిలో డ్రైవర్ల కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు.

ఎన్‌ఎల్‌ఎస్‌ఏ పథకాలపై అవగాహన అవసరం : జడ్జి

కడప రూరల్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): జాతీయ న్యాయసేవాధికార సంస్థ అమలు చేస్తున్న పథకాలపై పారాలీగల్ వాలంటీర్లు అవగాహనను పెంపొందించుకొని క్షేత్రస్థాయిలో ప్రజలకు అందేలా చూడాలని డీఎల్ఎస్ఏ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి బాబాఫక్రుద్దీన్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయసేవా సదన్‌లో పారాలీగల్ వాలంటీర్లకు ఎన్‌ఎల్‌ఎస్‌ఏ పథకాలు, చట్టాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ పారాలీగల్ వాలంటీర్లు పథకాల ప్రయోజనాలను అర్హులకు అందేలా చూడాలన్నారు. అలా గే ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా మాట్లా డుతూ ప్రతి ఒక్కరు నీటిని అవసరం ఏరకు వినియోగించాల న్నారు. ట్రైనీ న్యాయమూర్తులు ఎం.చంద్రశేఖర్, కె.సురేంద్రనాద్, పి.తేజసాయి, చీఫ్‌లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్.హరిబాబు, పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

పేరుకే మండల కేంద్రం..పారిశుధ్యం అస్తవ్యస్తం

● పట్టించుకోని అధికారులు, పాలకులు

సుండుపల్లె, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన సుండుపల్లెలో సమస్యలు ప్రజలను వెంటాడుతున్నాయి. కొన్నేళ్లుగా వీధి దీపాలు వెలగడం లేదు. ప్రధాన రహదారి అయిన సబ్‌స్టేషన్ నుంచి భైరవగుట్ట వరకు వీధి దీపాలు లేవు. అంతేగాకుండా కృష్ణానగర్, బాలాజీనగర్, ఆర్యవైశ్యబజార్, వినాయకనగర్, సాయన్నగారిపల్లెలో వీధి దీపాలు వెలగడం లేదు. ఎంపీడీవో కార్యాలయం సమీపంలోని వీధుల్లోనూ వీధి దీపాలు లేక ప్రజలు అంధకారంలో నడవాల్సి వస్తోంది. వీధి దీపాలు లేకపోవడంతో రాత్రివేళ దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి. సుండుపల్లె పంచాయతీకి ప్రతియేటా లక్షల రూపాయల ఆదాయం ఉంది. అయితే గత వైసీపీ పాలనలో ఆ నిధులు ఎలా ఖర్చు చేశారు. ఎవరికీ తెలియదు. ప్రజల కనీస అవసరాలు మాత్రం తీరడం లేదు. మండలంలోని ఈ పంచాయతీ అత్యంత పెద్ద పంచాయతీ పరిధిలోని పల్లెలు కూడా ఎక్కువే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మండల కేంద్రంలోని ప్రధాన సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



ఎంపీడీవో కార్యాలయం సమీపంలో రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు

రోడ్లపైనే మురుగు నీరు

సుండుపల్లెలో మురికి కాలువలు పూడిపోయి మురుగునీరు రోడ్లపై నిలిచి దుర్గంధం వెదజల్లుతోంది. మండల కేంద్రంలో దాదాపు కిలోమీటరు వరకు రోడ్డుకు ఇరువైపులా ఇంటి నిర్మాణాలు ఉన్నాయి. సుమారు 40కిపైగా వీధులు ఉన్నాయి. ప్రతి వీధి నుంచి ప్రధాన రహదారిపై ఉన్న డ్రైనేజీకి మురుగునీరు చేరాల్సి ఉంది. ప్రధాన రహదారిపై ఉన్న డ్రైనేజీ వ్యవస్థ పూడిపోవడంతో నీరు ఊరి బయటికి వెళ్లలేని పరిస్థితి.

వారపు సంతకు దిక్కెవ్వరు

సుండుపల్లె పంచాయతీకి లక్షల్లో ఆదాయాన్ని ఇచ్చే వారపు సంత గురించి అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. అది ఓ చెత్తకుండీలా తయారైంది. చుట్టుపక్కల ఇళ్ల వారికి, సుండుపల్లెకు వచ్చిపోయే ప్రజలకు మరుగు దొడ్డిగా తయారైంది. టీ దుకాణాల వారు, హోటల్ వారు వ్యర్థ పదార్థాలను ఇక్కడికి తీసుకువచ్చి వేయడంతో దుర్గంధం వెదజల్లుతోంది. రాత్రిపూట మందుబాబులకు అడ్డాగా మారింది. సంతకు సరైన గేటు లేక అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది.



మండల కేంద్రంలో వెలగని వీధి దీపం

సమస్యను ఉన్నతాధికారులకు తెలిపాం

మండల కేంద్రంలో డ్రైనేజీ సమస్య ఉంది. నిధులు లేవు. పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నాం. సర్పంచ్ ఎన్నికలు జరగకపోవడం వల్ల నిధులు రావడం లేదు. మండల కేంద్రం పెద్దది కావడంతో అరకొర నిధులతో సమస్యలను తీర్చలేం. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

- సురేశ్‌బాబు, ఈవోపీఆర్‌డీ, సుండుపల్లె

నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు: ఎస్ఐ



గాలివీడులో ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులతో మాట్లాడుతున్న ఎస్ఐ రామక్రిష్ణ

గాలివీడు, మార్చి22(ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రత నియమాలను ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ రామక్రిష్ణ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని పశువుల సంత మైదానంలో ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు సెల్‌ఫోన్ వాడడంతో పాటు పెద్ద శబ్దంతో పాటలు ప్లే చేసే ట్రాక్టర్ డ్రైవర్లకు ఉపేక్షించేది లేదన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

లక్కిరెడ్డిపల్లె, మార్చి 22 (ఆంధ్రజ్యోతి):లక్కిరెడ్డిపల్లె కేజీబీవీ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గానూ 6వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నాగలక్ష్మి తెలిపారు. ఏప్రిల్ 11 వరకు గడువు ఉందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.

క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు : ఎస్ఐ

లక్కిరెడ్డిపల్లె, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రవీంద్ర తెలిపారు. శనివారం స్థానిక పోలీసుస్టేషన్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐపీఎల్ ప్రారంభం కానున్న దృష్ట్యా ఎస్పీ ఆదేశాల మేరకు మ్యాచ్ బెట్టింగ్‌లపై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశారన్నారు. గతంలో క్రికెట్ బెట్టింగులు ఆడేవారిని అరెస్టు చేస్తామన్నారు.

రామాపురం: క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వెంకటసుధాకర్‌రెడ్డి హెచ్చరించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ శనివారం నుంచి ప్రారంభం కానున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌ల బెట్టింగ్‌లపై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశామని తెలిపారు.

సీఎం సహాయ నిధి పంపిణీ

పెనగలూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) :మండలంలోని అనంతంపల్లె గ్రామానికి చెందిన కస్తూరి శ్రీదేవి అనే మహిళకు శనివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అనంతంపల్లెలోని ఆమె నివాసంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయరావు, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, స్థానిక టీడీపీ నాయకులు దాసరి దామోదర్‌నాయుడు, డి.సుదర్శన్‌చౌదరి, కళాచంద్ర పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి పరుగులు

వీరబల్లి, మార్చి22(ఆంధ్రజ్యోతి): తమ ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామాల్లో అభివృద్ధి పరుగులుతీస్తోందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిలోకేశ్, జనసేన పార్టీ నాయకులు గుగ్గిళ్ల వెంకటేశు పేర్కొన్నారు. శనివారం సీసీ రోడ్డు పనులకు వారు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఏనాడు ఒక గ్రామంలో కూడా సీసీ రోడ్డు, మురుగు కాలువలు ఏర్పాటు చేసిన దాఖలాలు లేవన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రస్తుతం సీసీ రోడ్లు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మండలంలోని మారుమూల గ్రామ పంచాయతీ అయిన సానిపాయిలో ప్రస్తుతం రూ.25 లక్షలతో సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా జల్‌జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేస్తామన్నారు. వీరబల్లిలో నెల కొన్న తాగునీటి సమస్యపై పలువురు ఆయన దృష్టికి తీసుకెళ్లగా రోళ్లమడుగు తాగునీటి పథకం ద్వారా ప్రత్యేకంగా బోర్లు మంజూరు చేసి నీటి సమస్య లేకుండా చూస్తామని చమర్తి జగన్‌మోహన్‌రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు ఎం.భానుగోపాల్‌రాజు, టీడీపీ నాయకులు రమణ, జనసేన పార్టీ నందలూరు మండల శాఖ అధ్యక్షుడు కొట్టే హరి, నాయకులు పోకల రమేశ్, షేక్. సలీం, రెడ్డిరాణి, వీరయ్య, పసుపులేటి పవన్‌కల్యాణ్, బీజేపీ నాయకులు జయరామయ్య తదితరులు పాల్గొన్నారు.



నేతివాండ్లపల్లెలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న నాయకులు

న్యాయవాదుల సంఘానికి నామినేషన్ల ప్రక్రియ పూర్తి

● 7 పోస్టులకు 17 నామినేషన్లు

రాయచోటిటౌన్,మార్చి22(ఆంధ్రజ్యోతి): బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకోవడానికి ఈ నెల 29న జరగబోయే ఎన్నికలకు గానూ శనివారం సాయంత్రం 4 గంటలకు నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయినట్లు ఎన్నికల అధికారి కే. రాజ్‌కుమార్ రాజు తెలిపారు.బార్ అసోసియేషన్ కార్యవర్గంలో ఎన్నికల ద్వారా ఏడుగురిని ఎన్నుకోవాల్సి ఉండగా ఏడు పోస్టులకు గానూ 17 నామినేషన్లు దాఖలైనట్లు ఆయన ప్రకటించారు. అందులో అధ్యక్ష పదవికి గానూ ఎస్. ప్రభాకర్‌రెడ్డి, వై. రమేశ్‌రెడ్డి, ఉపాధ్యక్ష ప్రదవికి ధనుంజయ్‌కుమార్, టీ. ఈశ్వర్, ఎంఎల్ రామచంద్రారెడ్డి, వై. రాంమోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శికి పీ. రెడ్డిబాషా, పీ. శ్రీనివాసులు, సహాయ కార్యదర్శులుగా డీ.నాగముని, ఎంవీ రమణ, రామ్‌కుమార్, ట్రెజరర్‌గా ఆదిరెడ్డి నాయక్, నాగరాజ, స్పోర్ట్స్ సక్రటరీగా వీ.సిద్దయ్య, కే. బాలచంద్ర, లైబ్రరీ సెక్రటరీగా టీవీ రమణ, డీ. రామకుమార్‌లు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి వివరించారు.



మాట్లాడుతున్న రాజకుమార్‌రాజు

నాణ్యతలో రాజీపడొద్దు

వీరబల్లి, మార్చి22(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనుల్లో రాజీపడొద్దని ఎంపీడీవో నూర్జహాన్ పేర్కొన్నారు. శనివారం సానిపాయి పంచాయతీలో జరుగుతున్న ఉపాధి పనులను ఆమె తనిఖీ చేశారు. రైతులకు ఉపయోగపడే ఫారం పాండ్స్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎస్ఎంఎంఎస్‌లో గానీ మస్టర్లలో గానీ తప్పులు జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏపీవో నాగరాజు, ఈసీ ఆంజనేయులు, ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్ పాల్గొన్నారు.

నేడు సుగవాసి రాక

సిద్దవటం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం ఆదివారం ఉదయం 10 గంటలకు రానున్నారు. మండలంలోని మాధవరం గ్రామం ఎస్‌కే నగర్‌లో భద్రావతి భావనారాయణ చేనేత సొసైటీ ప్రారంభోత్సవానికి రానున్నట్లు సొసైటీ చైర్మన్ జింకా శ్రీనివాసులు తెలిపారు. ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఫారంపాండ్లతో భూగర్భ జలాలు వృద్ధి

రైల్వేకోడూరు రూరల్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): ఫారంపాండ్ల ఏర్పాటుతో భూగర్భజలాలు వృద్ధిచెందుతాయని కుడా చైర్మన్, రైల్వేకోడూరు టీడీపీ ఇన్‌చార్జ్ ముక్కా రూపానందరెడ్డి తెలిపారు.

శనివారం అంతర్జాతీయ జల దినోత్సవం సందర్భంగా కోడూరు మండలంలోని కె.బుడుగుంటపల్లె పంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఫారంపాండ్‌కు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఉపాధిహామీ పథక అదనపు ప్రోగ్రాం అధికారి మృత్యుంజయ రావు మాట్లాడుతూ మండలంలో 484 ఫారం పాండ్స్ జూన్ ఆఖరి లోపు పూర్తి చేయాలనే లక్ష్యంతో పనులు ప్రారంభించామన్నారు. పంచాయతీ సర్పంచ్ చంద్రశేఖర్, టీడీపీ నాయకులు తిరుపతి చంద్రశేఖర్, సుబ్బరామరాజు, సిద్ధేశ్వర, తాతంశెట్టి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



రైల్వేకోడూరు: పనులు ప్రారంభిస్తున్న ముక్కా రూపానందరెడ్డి

నీటి గుంతలతో భూగర్భజలాలను వృద్ధి చేద్దాం

సంబేపల్లె, మార్చి22(ఆంధ్రజ్యోతి): నీటి గుంతల ఏర్పాటుతో భూగర్భజలాలను వృద్ధి చేద్దాం అని టీడీపీ మాజీ జెడ్పీటీసీ నాయకులు మల్లు నరసారెడ్డి, ఎంపీడీవో రామచంద్ర తెలిపారు. శనివారం ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా పెద్దబిడికీలో ఫారం పాండ్ గుంతల పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద పొలాల వద్ద ఫారం పాండ్ గుంతలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఈ గుంతల ద్వారా భూగర్భజలాలు పెరుగుతాయని వాలు ప్రాంతంలో ఫారం పాండు ఏర్పాటు చేసుకోవాలని రైతులకు తెలిపారు. ఉపాధి ఏపీవో రెడ్డిజవహర్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ మల్లు విష్ణువర్ధన్‌రెడ్డి, యువగళం సభ్యులు మండిపల్లి సిద్దారెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

నీటిని వృథా చేయవద్దు

సుండుపల్లె, మార్చి22 (ఆంధ్రజ్యోతి): నీటిని వృథా చేయవద్దని ఆర్‌హెచ్‌జీబీ ఎంఎస్ఎస్ సంస్థ ప్రతినిధులు నరసింహులు, చంద్రానాయక్ తెలిపారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా నీటి ప్రాముఖ్యతను వివరించారు. నీటి వనరులను ఒడిసి పట్టడం, నీటిని వృథా చేయకుండా ఎలా సద్వినియోగం చేసుకోవాలి అనే విషయాలపై రైతులకు తెలియజేశామన్నారు. నాబార్డు ప్రతినిధులు రైతులకు ఉపయోగపడే పుస్తకాలను అందజేశారు.

నీటిపారుదల రంగానికి అగ్ర తాంబూలం

రాజంపేట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : రైతులకు ఉపయోగపడే నీటిపారుదల రంగానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అగ్ర తాంబూలం కల్పిస్తోందని టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. శనివారం రాజంపేట మండలం ఊటుకూరులో రైతు రాయపురాజు పెంచల్‌రాజు పొలంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద నీటికుంటల నిర్మాణానికి భూమిపూజ చేశారు. వర్షపు నీటిబొట్టును వొడిసి పట్టి వేసవి కాలంలో ఈ సేద్యపు కుంటలను ఏర్పాటు చేసి వర్షాకాలపు నీటిని నిల్వ ఉంచడం వల్ల భూగర్భజలాలు గణనీయంగా పెరుగుతాయన్నారు. ఏపీవో బాలయ్య, జేఈ మీనాకుమారి, మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్యనాయుడు, మాజీ అధ్యక్షుడు కోవూరు సుబ్రమణ్యంనాయుడు, పార్లమెంట్ కార్యదర్శి కొండా శ్రీనివాసులు, పెంచల్‌రాజు పాల్గొన్నారు.

ప్రారంభమైన పాలేటమ్మ జాతర



అలంకరణలో అమ్మవారు

చిన్నమండెం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దిగువగొట్టివీడు గ్రామ పంచాయతీలో శనివారం రాత్రి అట్టహాసంగా పాలేటమ్మ జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం ఉదయం నుండి పాలేటమ్మను ప్రత్యేక అలంకరణలో అలంకరించి వైభవంగా తీర్చిదిద్దారు. అమ్మవారికి మహిళలంతా సామూహికంగా పొంగళ్లు సమర్పించారు. శనివారం రాత్రికి చాందినీ బండ్లు కట్టి జాతర సందర్భంగా ఊరేగింపులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు నిర్వహించినట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

వీరబల్లి, మార్చి22(ఆంధ్రజ్యోతి): ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌వో కొండయ్య అన్నారు. వీరబల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 104 ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని, ఎన్‌సీడీ కార్యక్రమంపై గ్రామాల్లో శనివారం విచారణ చేపట్టారు. వైద్యులు మనీషా, జియావుల్లా, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు జాగ్రత్తగా ఉండాలి



డాక్టర్ బ్రహ్మకుమారి

రైల్వేకోడూరు రూరల్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు బ్రహ్మకుమారి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది ప్రతి గ్రామానికీ వెళ్లి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నారన్నారు.ఆరోగ్య సమస్యలు ఉంటే తక్షణమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు రావాలని కోరారు.

ఘనంగా షిరిడీసాయి వార్షికోత్సవం

రాయచోటిటౌన్, మార్చి22(ఆంధ్రజ్యోతి): అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని ఎస్ఎన్‌కాలనీలో వెలిసిన షిరిడీసాయిబాబా ఆలయ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. రాయచోటి నియోజకవర్గం టీడీపీ నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి పూజల్లో పాల్గొన్నారు. వర్షాలు సంవృద్ధిగా కురవాలని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ భయారెడ్డి, కమిటీ సభ్యులు లయన్ నాగేశ్వరరావు, వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు గంగమ్మ జాతర

సిద్దవటం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మాచుపల్లె గ్రామం శాంతినగర్ ఉక్కాయపల్లె, మాచుపల్లె గ్రామాల్లో నేడు గంగమ్మ జాతర జరగనుంది. దర్శనానికి వచ్చే భక్తులకు మంచినీటి వసతి, చలువ పందిళ్లు, అన్నదానం ఏర్పాటు చేశారు. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అమ్మవారికి గ్రామ మహిళలు పెద్దఎత్తున పాల్గొని బోనాలు సమర్పిస్తారని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

రూ.15 లక్షలతో సీసీ రోడ్లకు భూమిపూజ

పెనగలూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నారాయణ నెల్లూరు ఎస్టీ కాలనీ గ్రామాల్లో శనివారం కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి రూ.15 లక్షల ఉపాధిహామీ నిధులతో సిమెంటు రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా రూపానందరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో వందశాతం మౌలిక వసతులు కల్పించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాన ఉద్దేశ్యమన్నారు. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.నాగేంద్ర, బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ లేబాక శ్రీనివాసులరెడ్డి, రెడ్డయ్యరెడ్డి, పాలిరెడ్డి కె.బాలక్రిష్ణ, నరేష్‌బాబు, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి షమీర్, డి.దామోదర్‌నాయుడు, జనసేన మండల కార్యదర్శి గొబ్బూరు హరిబాబురాయల్, సుదర్శన్‌చౌదరి పాల్గొన్నారు.

ప్రణాళికలు తయారు చేసుకోవాలి

ఓబులవారిపల్లె, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : స్వయం సహాయక సంఘాలు ప్రణాళికలు తప్పకుండా తయారు చేసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ తెలిపారు. శనివారం ఎస్‌హెచ్‌జీ గ్రూపులకు సంబంధించిన వార్షిక అప్పులు, జీవనోపాదుల ప్రణాళికలు తయారీపై డివిజన్‌స్థాయి ఏపీఎంలు, సీసీలకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డీపీఎంఐ బి.వేణుమాదవ్, డీపీఎం బీఎల్ లక్ష్మీప్రసాద్‌రెడ్డి, డీపీఎంఎల్‌హెచ్ గంగార్జున, ఉన్నతి ఏపీఎం వెంకటరమణ, కోడూరు ఏరియా కోఆర్డినేటర్ మల్లికార్జునరాజు, అలాగే ఏడు మండలాల ఏపీఎంలు, సీసీలు హాజరు కావడం జరిగింది.

పశువైద్య శిబిరాలను వినియోగించుకోండి

సంబేపల్లె, మార్చి22(ఆంధ్రజ్యోతి): పాడి రైతులు పశువైద్య శిబిరాలను వినియోగించుకోవాలని మాజీ జెడ్పీటీసీ మల్లు నరసారెడ్డి, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి గుణశేఖర్‌పిళ్లై తెలిపారు. శనివారం శెట్టిపల్లి గ్రామం వల్లబండపల్లెలో పశుగణాభివృద్ధి శాఖ, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శన పశువైద్య శిబిరం నిర్వహించారు. పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, గ్రామీణ పశువైద్యాధికారి రెడ్డిధ్యాన, శివరామిరెడ్డి, శుభ నిరీక్షణ, పశువైద్య సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ విద్యాశాఖాధికారికి గాయాలు



చికిత్స తీసుకుంటున్న నారాయణ

సిద్దవటం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కడప - బద్వేల్ రహదారి కమ్మపాలెం యానాది కాలని వద్ద శనివారం రాత్రి కడప నుంచి కారులో వస్తున్న విశ్రాంత విద్యాశాఖాధికారి పాలెం నారాయణకు రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఆయన గాయపడ్డారు. స్థానికులు వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఒంటిమిట్ట సీఐ బాబును వివరణ కోరగా తమకు సమాచారం అందలేదన్నారు.

వాహనాలకు రికార్డు లేకుంటే చర్యలు తప్పవు : డీఎస్పీ

సిద్దవటం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : మండంలోని కడప-చెన్నై జాతీయ రహదారి బాకరాపేట చెక్‌పోస్టు వద్ద శనివారం సాయంత్రం కడప డీఎస్పీ ఎ.వెంకటేశ్వర్లు వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సరైన రికార్డులు లేకుంటే చర్యలు తప్పవని అతివేగం ప్రమాదకరమని ఆయన సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించి వాహనాలు వెళ్లాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించాలని, వాహనదారులకు అవగాహన కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి.బాబు, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయ రహదారి బాకరాపేట చెక్‌పోస్టు వద్ద వాహనదారులకు అవగాహన కల్పించిన కడప డీఎస్పీ

ధరాపాతం!

సిరులు కురిపించిన తీపి గుమ్మడి సాగు ఇప్పుడు రైతుకు గుదిబండగా మారుతోంది. గత ఏడాది ఆగస్టు నుంచి జనవరి వరకు కిలో రూ.6 నుంచి రూ.16 వరకు ఉన్న ధర, గత ఇరవై రోజుల్లో కిలో రూ.2 కు పడిపోయింది. కాయల కొనుగోలుకు వ్యాపారులు ముందుకు రాకపోవడంతో, దిక్కుతోచని రైతులు గుమ్మడి కాయలను తోటల్లోనే వదిలేస్తున్నారు. మరికొంత మంది తోటల్లో చూడలేక తెంపి పొలం బయట చెట్ల కిందనో, రోడ్డు పక్కనో పడేస్తున్నారు. విత్తనం పెట్టినపుడు ఉన్న ధర దిగుబడి వచ్చే సమయానికి లేకపోవడంతో పెట్టుబడి కూడా దక్కక నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మన గుమ్మడి ఎగుమతి అయ్యే రాష్ట్రాల్లో ఇపుడు దిగుబడులు వస్తుండటమే ధరల పతనానికి కారణమని రైతులు వాపోతున్నారు.



ధర లేకపోవడంతో తోటలోనే వదిలేసిన గుమ్మడికాయలు

- భారీగా పతనమైన తీపి గుమ్మడి ధర
- కిలో రూ.2కూ కొనేవారు లేరు
- కోత కూలి కూడా రాదని.. పొలాల్లోనే..
- పొలం గట్లపై కుప్పలుగా.. కోసిన కాయలు
- పెట్టుబడికీ గండి!

తంబళ్లపల్లె, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): తక్కువ పెట్టుబడితో నికరమైన ఆదాయం వస్తుండటంతో మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లో క్రమక్రమంగా గుమ్మడి సాగు పెరుగుతోంది. ఈ క్రమంలో గత డిసెంబరు, జనవరి మాసాల్లో రెండు నియోజకవర్గాల్లో సుమారు 200 ఎకరాలకు పైగా గుమ్మడిని సాగు చేశారు. దున్నకం దగ్గర నుంచి విత్తనం, ఎరువులు, కాయలు కోత కూలీలు అన్నీ కలిపి ఎకరాకు సుమారు రూ.20 నుంచి రూ.25 వేలు వరకు పెట్టుబడి పెట్టారు. సాధారణంగా భూమి స్వభావం, అనుకూలతను బట్టి ఒక ఎకరానికి సరాసరి 7 నుంచి 10 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. గత ఏడాది ఆగస్టు నుంచి డిసెంబరు, జనవరి వరకు గుమ్మడి ధరలు కిలో రూ.6 నుంచి రూ.16 మధ్యలో ఉండేవి. తీరా దిగుబడి వచ్చేసరికి కిలో ధర రూ.1, 2లకు పడిపోయిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఎకరాకు 9 టన్నుల దిగుబడి వస్తే, కిలో రూ.2 చొప్పున విక్రయిస్తే రూ.18వేలు ఆదాయం వస్తుంది. పెట్టుబడి రూ.20వేలు అనుకున్నా, సొంత కష్టం పోనూ రైతుకు రూ.2వేలు నష్టం వస్తుంది. అయితే, కిలో రూ.4లకు ధర పలికినా నష్ట ఉండదని రైతులు చెపుతున్నారు.

ఆ ఐదు నెలలు మంచి డిమాండ్

సాధారణంగా మన నేలల్లో పండిన గుమ్మడికి సెప్టెంబరు నుంచి జనవరి వరకు బయట రాష్ట్రాల్లో మంచి డిమాండ్ ఉంటుంది. పొరుగు రాష్ట్రాలైన కర్నాటక, తమిళనాడులతో పాటు కలకత్తా, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, అస్సాం తదితర రాష్ట్రాలకు లారీల్లో ఎగుమతి అవుతుంటాయి. అక్కడి ప్రజలు గుమ్మడి కాయలను ఎక్కువగా హల్వా, స్వీట్లు, కేకులతో పాటు సాంబారుల్లో ఉపయోగిస్తుంటారు. సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు, జనవరి మాసాల్లో వినాయకచవితి, దీపావళితో పాటు పెద్ద పండుగలైన దసరా, సంక్రాంతి ఉండటంతో బయటి రాష్ట్రాల్లో తీపి గుమ్మడికి మంచి డిమాండ్ ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఇక్కడి రైతులు జూన్ నుంచి సెప్టెంబరు నెలల్లో ఎక్కువగా గుమ్మడిని సాగు చేస్తుంటారు. అయితే, మహాశివరాత్రి, రానున్న ఉగాది పండుగలను దృష్టిలో ఉంచుకుని మంచి ధర ఉంటుందనే నమ్మకంతో పలువురు రైతులు డిసెంబరు, జనవరి నెలల్లో గుమ్మడిని సాగు చేశారు. తీరా పంట చేతికొచ్చే సమయంలో ధరలు పతనం కావడంతో కాయలను కొనే వారే లేక తోటలోనే వదిలేస్తున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు.

వ్యాపారులు రావడం లేదు

సాధారణంగా వ్యాపారులు నేరుగా తోట వద్దకు వచ్చి కాయలు కొనుగోలు చేసి బయటి రాష్ట్రాలకు ఎగుమతి చేస్తుంటారు. కాయలు పక్వానికి రాకముందే వ్యాపారులు తోటల్లో వాలిపోయి ముందుగానే రేటు కుదుర్చుకుని అడ్వాన్సులు ఇస్తుంటారు. అయితే నెల రోజులుగా గుమ్మడి తోటల్లో ఆ పరిస్థితి కనిపించడం లేదు. వ్యాపారులకు రైతులు పదే, పదే ఫోన్లు చేసి మా దగ్గర పంట ఉంది ఎంతో కొంత ఇచ్చి కోసుకెళ్లండి అంటున్నా వారు ఈ రోజొస్తాం, రేపొస్తాం, ఇప్పుడు ధర లేదు అంటూ కాలం గడిపేస్తున్నారు. దీనికి కారణం మన కాయలు దిగుమతి చేసుకుంటున్న రాష్ట్రాల్లో గుమ్మడి దిగుబడులు వస్తుండడంతో ధర కుప్పకూలినట్లు రైతులు చెపుతున్నారు.



కొనుగోలుదారులు రాకపోవడంతో చెట్టకింద పడేసిన గుమ్మడికాయలు



ధర పతనం కావడంతో వదిలేసిన గుమ్మడి తోట

కాయలు తెంపి చెట్టు కింద పోశా..



నేను మూడు ఎకరాల్లో గుమ్మడి సాగు చేశాను. పంటకు సుమారు రూ.60వేలకు పైగా పెట్టుబడి వచ్చింది. డిసెంబరు, జనవరి నెలల్లో కిలో రూ.10 నుంచి 6 వరకు పలికిన ధర మార్చిలో రూ.2, 1లకు పడిపోయింది. పదిహేను, ఇరవై రోజులు ఎదురు చూసినా కాయలు కొనడానికి వ్యాపారస్తులు ఎవ్వరూ రాలేదు. దీంతో కాయలను పీకి పొలం పక్కన చెట్టు కింద పోశాను.

- ధనుంజయరెడ్డి, గుమ్మడి రైతు, దేవరబురుజు

వ్యాపారులు రావడం లేదు



నేను 50 కుంటల్లో రూ.22 వేలు పెట్టుబడి పెట్టి తీపి గుమ్మడి సాగు చేశాను. ఒక్కో కాయ 4 నుంచి 8 కేజీల బరువుతో దిగుబడి చాలా బాగా వచ్చింది. ఇదే సమయంలో ఇతర రాష్ట్రాల్లో కూడా దిగుబడులు రావడంతో డిమాండ్ పడిపోయింది., ఇరవై రోజుల నుంచి చూస్తున్నా కాయలు కొనడానికి వ్యాపారులే రావడం లేదు. దీంతో చేసేదేమీ లేక తోటను అలాగే వదిలేశా

- గుమ్మడి రైతు, రామస్వామిరెడ్డి, బోరెడ్డివారికోట

ముదివేడు రికార్డింగ్ డ్యాన్సులపై ఎస్‌బీ విచారణకు ఆదేశం

● డ్యాన్సులకు వినియోగించిన ట్రాక్టర్ సీజ్



పోలీసులు సీజ్ చేసిన ట్రాక్టర్

కురబలకోట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పడమటి ప్రాంత మండలాల్లో ప్రసిద్ధి చెందిన ముదివేడు దండుమారెమ్మ జాతరలో జరిగిన అర్ధనగ్న నృత్యాలపై పూర్తిస్థాయిలో విచారణ చేయాలని ఎస్పీ స్పెషల్ బ్రాంచ్ పోలీసు అధికారుల ను ఆదేశించారు. ముదివేడు జాతరలో రికార్డింగ్ డ్యాన్సుల హోరు శీర్షికన ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. రికార్డింగ్ డ్యాన్సులకు సంబంధించి వీడియోలను పలువురు వాట్సాప్ ద్వారా ఎస్పీకి పంపించారు. కాగా మండల పరిధిలోని మట్లివారిపల్లె, నడింపల్లె, గోళ్ళపల్లె, తూపల్లె, పరదేశిపల్లె, కోనంగివారిపల్లె గ్రామాల్లో మహిళలు, హిజ్రాలతో విచ్చలవిడిగా డీజే సౌండ్స్ నడుమ అర్ధనగ్న నృత్యాలను నిర్వహించారు. అయితే, నామమాత్రంగా ఒకటి, రెండు గ్రామాలకు చెందిన వాహనాల మీద మాత్రమే పోలీసులు కేసులు నమోదు చేసి చేతులు దులుపుకున్నారు. కాగా, శనివారం రికార్డింగ్ డాన్సులకు వినియోగించిన మరో ట్రాక్టర్‌ను సీజ్ చేయగా, వైసీపీకి చెందిన కొంతమంది నేతలు నిర్వాహకులపై కేసులు లేకుండా చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

మౌలా కా పహాడ్ దర్గాలో ఫాతెహా



ఇఫ్తార్ విందులో పెద్ద దర్గా గురువు ఆరిఫుల్లాహుస్సేనీ, దాసరిపల్లి జయచంద్రా రెడ్డి , దర్గా కమిటీ సభ్యులు తదితరులు

పెద్దమండ్యం, మార్చి22 (ఆంధ్రజ్యోతి) పెద్దమండ్యం మండలం కలిచెర్ల మౌలా కా పహాడ్ దర్గా లో శనివారం రంజాన్ 21వ ఉపవాస దినాన్ని పురస్కరించుకుని కడప అమీన్‌పీర్ పెద్ద దర్గా పీఠాధిపతి కెఎస్ఎస్ ఆరిఫుల్లా హుస్సేనీ ఫాతెహా నిర్వహించారు. ముందుగా దర్గాలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, తంబళ్లపల్లి టీడీపీ ఇన్‌చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి, టీడీపీ సమన్వయకర్త నీడ్ మల్లికార్జున నాయుడు, లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, రాహుల్‌రెడ్డి, టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, తహసీల్దార్ సయ్యద్ అహ్మద్‌తోపాటు పలువురు అధికారులు, కూటమి నేతలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మదనపల్లి డీఎస్పీ కొండయ్య నాయుడు ఆధ్వర్యంలో ఐదుగురు సీఐలు, 8 మంది ఎస్ఐలు, 77 మంది పోలీసులు బందోబస్తులో పాల్గొనట్లు ములకలచెరువు సీఐ లక్ష్మన్న తెలిపారు.

మంటల్లో పడి ఒకరి మృతి



చిన్నసుబ్బయ్య మృతదేహం

రామాపురం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో కొండ కు నిప్పంటించబోయిన ఓ వ్యక్తి ఒంటికి మంటలంటుకుని మృతి చెందాడు. ఏఎస్ఐ వెంకటరమణ కథనం మేరకు.. మండలంలోని నల్లగుట్టపల్లి బీసీ కాలనీకి చెందిన గంప చిన్న సుబ్బయ్య (55) శుక్రవారం సాయంత్రం గుట్టకు నిప్పంటించేందుకని పొలం వద్దకు వెళ్లాడు. రాత్రయినా అతను తిరిగి ఇంటికి వెళ్లలేదు. కాగా, శనివారం ఉదయం కాలిపోయిన స్థితిలో ఉన్న అతని మృత దేహాన్ని గొర్రెల కాపరులు గుర్తించారు. వారు సమాచారం అందించడంతో భార్య సుబ్బమ్మ అక్కడికి వెళ్లి మృతి చెందింది తన భర్తగా గుర్తించి రామాపురం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీ సులు సంఘటన స్థలాన్ని సందర్శించి, మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. సుబ్బయ్య ఒక కొడుకు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కాగా, మద్యం మత్తు కారణంగానే మంటలంటుకుని అతను మృతి చెందినట్లు పోలీసులు, స్థానికులు భావిస్తున్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య



లత మృతదేహం

మదనపల్లె అర్బన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వివాహిత ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు తాలూకా సీఐ కళా వెంకటరమణ తెలిపారు. వలసపల్లె గ్రామం దిగువ కృష్ణాపురానికి చెందిన గణేష్ ప్రైవేటు వాహనాలకు డ్రై వర్‌గా పని చేస్తుంటాడు. 22 ఏళ్ల క్రితం కర్ణాటక రాష్ట్రం, కోలార్ జిల్లా ములబాగల్‌కు చెందిన లత(38)ను ప్రేమ వివాహం చేసుకున్నాడు. కాగా, తల్లిదండ్రులు చనిపోవడంతో ముళబాగిలులో ఒంటరిగా ఉన్న తన అక్క కూతురును ఇంటికి తీసుకురావాలని శుక్రవారం రాత్రి లత భర్తను కోరగా, తనకు సమయం కుదరలేదని సమాధానమిచ్చాడు. దీంతో క్షణికావేశంతో చీరతో ఇంట్లోని కమ్మీకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తాలూకా పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు సీఐ తెలిపారు.

కుక్కల బారినుంచి జింకను కాపాడిన యువకులు



కుక్కలదాడిలో గాయపడిన జింక

నందలూరు,మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ఓ జింకను కుక్కల బారి నుంచి స్థానికులు రక్షించారు. మండలంలోని నేషనల్ హైవే బైపాస్ పక్కన ఉన్న వరి పొలాల్లో శనివారం జింకను కుక్కలు తరుముతున్న విషయం కొంతమంది యువకులు గుర్తించారు. వెంటనే దానిని కాపాడి స్థానిక పోలీసుస్టేషన్‌కు, అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు జింకను స్వాధీనం చేసుకుని అటవీశాఖ అధికారులకు అప్పగించారు. గొల్లపల్లెకు చెందిన యువకులు బడే తిమ్మయ్య, పవన్‌కుమార్, కొండయ్య, నందకుమార్, షమీవుల్లాలను స్థానికులు అభినందించారు.

హార్డ్‌వేర్ దుకాణంలో చోరీ

కురబలకోట, మార్చి 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని చేనేతనగర్‌లోని హార్డ్‌వేర్ దుకాణంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. మండలంలోని అంగళ్లుకు చెందిన నవాజ్ హార్డ్‌వేర్ దుకాణం పైకప్పు రేకులను కత్తిరించి లోనికి ప్రవేశించిన దుండగుడు రూ.25వేలు నగదు, కంప్యూటర్ మానిటర్‌ను ఎత్తుకెళ్ళాడు. ఈ చోరీకి సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు ముదివేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్‌ఎంపీలు ప్రథమ చికిత్సకే పరిమితం కావాలి




అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ చంద్రశేఖర్

పీలేరు, మార్చి 22(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందిస్తున్న ఆర్‌ఎంపీలు, పీఎంపీలు కేవలం ప్రథమ చికిత్సకే పరిమితవ్వాలని పీలేరు ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం పీలేరు నియోజకవర్గంలోని ఆర్‌ఎంపీలు, పీఎంపీలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో చాలా చోట్ల ఆర్‌ఎంపీలు, పీఎంపీలు ఎంబీబీఎస్ వైద్యుల్లా అన్ని రకాల జబ్బులకు వైద్యం చేస్తున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందన్నారు. ఆర్‌ఎంపీలు, పీఎంపీలు రోగులకు ప్రథమ చికిత్స అందించి సమీప పీహెచ్‌సీలు, ప్రభుత్వ ఆస్పత్రులకు రెఫర్ చేయాలన్నారు. అలా కాకుండా తమ పేర్ల ముందు డాక్టర్ అని పెట్టుకోవడం, నర్సింగ్ హోంలను నడపడం చట్టవిరుద్ధమన్నారు. జిల్లా డెమో అధికారి దేవశిరోమణి మాట్లాడుతూ చాలా మంది ఆర్‌ఎంపీలు, పీఎంపీలు రోగులకు సెలైన్ ఎక్కించడం, కాన్పులు, అబార్షన్లు చేయడం, దీర్ఘకాలిక వ్యాధులకు కూడా వైద్యం చేస్తున్నారన్నారు. అటువంటి వారికి చట్టంపై అవగాహన కల్పించేందుకు సదస్సు ఏర్పాటు చేశామన్నారు. భవిష్యత్తులో అటువంటి పనులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కలికిరి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రథమ చికిత్స అందించే విధానాలు, అందుకు వాడాల్సిన మందుల మోతాదుల గురించి వివరించారు. పీలేరు అర్బన్ సీఐ యుగంధర్ మాట్లాడుతూ చట్టవిరుద్ధంగా ప్రవర్తించే ఆర్‌ఎంపీలు, పీఎంపీలపై నమోదయ్యే కేసుల గురించి తెలియజేశారు కార్యక్రమంలో తలపుల పీహెచ్‌సీ వైద్యాధికారి చంద్రశేఖర్ నాయక్, హెచ్ఈ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో పశు సంరక్షణ తప్పనిసరి

తంబళ్లపల్లె, మార్చి 22(ఆంధ్రజ్యోతి): వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున పశువుల సంరక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తంబళ్లపల్లె పశుసంవర్థక శాఖ ఏడీ సుమిత్ర సూచించారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వేసవిలో పశువులు వడ దెబ్బకు గురయ్యే అవకాశం ఉందన్నారు. "ఉదయం 10 గంటల లోపు, సాయంత్రం 4 గంటలపైన మాత్రమే పశువులను మేతకు బయటకు వదలాలన్నారు. మిగిలిన సమయాల్లో చెట్ల కింద నీడలో కాని, చుట్టూ చెట్లు ఉండే పాకల్లో కట్టేసి మేపడం చాలా మంచిదన్నారు. పొదుగు వాపు వ్యాధి రాకుండా పాకలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎండ ప్రభావంతో పశువుల్లో పాల దిగుబడి, వెన్న శాతం తగ్గే అవకాశం ఉందన్నారు. ఇందుకు ఆహారం అందించే విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పశువులకు తాగినంతమేరకు శుభ్రమైన నీరు అందుబాటులో పెట్టాలన్నారు. ఎక్కువ శక్తినిచ్చే ఆహారం పచ్చి గడ్డి, దాణాలో మినరల్ మిక్చర్ కలిపి ఇవ్వాలన్నారు. విటమిన్ 'ఎ' ఇంజక్షన్‌ను ఒక పశువుకు 1గ్రాము చొప్పున నెలలో 5 సార్లు ఇవ్వాలన్నారు. ఒకవేళ పశువులకు వడదెబ్బ తగిలితే వెంటనే చల్లని గాలి వీచే ప్రదేశంలోకి తీసుకెళ్లి పశు వైద్యులను సంప్రదించి ఆయన పర్యవేక్షణలో సెలైన్ పెట్టి చికిత్స అందించాలన్నారు. పశువులపైన చల్లని తడి బట్టలను కప్పాలన్నారు. సెప్టెంబరు మాసం వరకు సూచించిన జాగ్రత్తలను పాటించాలని ఏడీ తెలిపారు.

ప్రాణం తీసిన ఈత సరదా!



అనిల్ మృతదేహం

కలకడ, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ఈతకు వెళ్లిన ఓ యువకుడు నీటిలో మునిగి మృతి చెందాడు. ఎస్ఐ రామాంజనేయులు తెలిపిన వివరాల మేరకు.. సంబేపల్లి మండలం శెట్టిపల్లి పంచాయతీ కొత్త మాదిగపల్లికి చెందిన అనిల్ (20) శనివారం తన స్నేహితులతో కలిసి మండల పరిధిలోని ఝరికోనలో ఈదులాడుతూ నీటిలో మునిగి పోయాడు. అతని స్నేహితులు మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించినట్లు సమాచారం అందడంతో, పోలీసులు అక్కడికి వెళ్లి మృత దేహాన్ని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ వివరించారు. కాగా యువకుడి మృతిపై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

గ్యాస్ సిలిండర్ పేలి.. టీ దుకాణం ధ్వంసం



చికిత్స పొందుతున్న కృష్ణయ్య

కురబలకోట/మదనపల్లె, మార్చి 22(ఆంధ్రజ్యోతి): గ్యాస్‌పిలిండర్ పేలి టీ దుకాణం ధ్వంసం కావడంతో పాటుగా దుకాణ యజమాని తీవ్రంగా గాయపడ్డాడు. మండలంలోని అంగళ్ల బస్టాండ్ సమీపంలో కృష్ణయ్య(52) టీ దుకాణాన్ని నిర్వహిస్తుంటాడు. శనివారం ఉదయం టీ పెట్టేందుకు గ్యాస్ స్టౌ వెలిగిస్తుండగా, సిలిండర్ పేలింది. దీంతో తీవ్రంగా గాయపడ్డ ఆయనను 108 సాయంతో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతికి రెఫర్ చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ కో ఆర్డినేటర్ మల్లికార్జుననాయుడు పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. రాజంపేట పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు సురేంద్రయాదవ్ పరామర్శించాడు.

సీసీ కెమెరాల నిఘాతో నగదు రికవరీ



బాధితురాలికి నగదు అందజేస్తున్న పోలీసులు

రాయచోటిటౌన్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): రాయచోటికి చెందిన ఒక మహిళ ఆసుపత్రిలో తన పర్సు పోగొట్టుకొని శనివారం పోలీస్‌స్టేషన్‌కు రాగా, సురేంద్ర అనే కాని స్టేబుల్ సీసీ కెమెరాలు పరిశీలించి ఆమె పోగొట్టుకున్న నగదును రికవరీ చేశారు. ఈ సందర్భంగా సీఐ బీవీ చలపతి మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలందరూ తమ నివాసాలవద్ద సీసీ కెమెరాలు అమర్చుకుంటే అవి మీకు, మీ చుట్టుపక్కల వారికి భద్రత కల్పిస్తాయన్నారు. దుకాణదారులు, షాపుల యజమానులు, తదితరులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

కొబ్బరి చెట్లపై పిడుగులు



పిడుగుపాటుతో మండుతున్న కొబ్బరి చెట్టు

రామసముద్రం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): రామసముద్రం మండలం చెంబకూరులో శనివారం సాయంత్రం పొలంలో ఉన్న కొబ్బరిచెట్టుపై పిడుగు పడింది. చెట్టుపూర్తిగా కాలిపోయింది. దీనితో ఇంటిలోని వారు భయభ్రాంతులకు గురయ్యారు. ఎవరికి అపాయం కలుగలేదు. మండలంలో ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి వర్షం కురిసింది.

పెద్దతిప్పసముద్రం: మండలంలోని రంగసముద్రంలో శనివారం సాయంత్రం భారీ ఉరుములు, మెరుపులు సంభవించాయి. విద్యుత్ ఉపకేంద్రం సమీపంలో ఉన్న బొక్కసం శివయ్య పంటపొలాల్లోని కొబ్బరిచెట్టు మీద పిడుగుపడడంతో పాక్షికంగా కాలిపోయింది. ఆ ప్రదేశంలో జనసంచారం లేకపోవడంతో ఎవరికీ ఎటువంటి ప్రమాదం లేదని గ్రామస్తులు తెలిపారు.

ఎస్టీ గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

రాయచోటి(కలెక్టరేట్), మార్చి22(ఆంధ్రజ్యోతి): ఎస్టీ గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్టీ ట్రైబల్ వెల్ఫేర్ ఇన్‌చార్జి ఏడీ సురేశ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయచోటి, కేవీపల్లి, పీలేరుల్లో ఉన్న ఎస్టీ గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి 5, 6, 7, 9 తరగతుల విద్యార్థులకు పరీక్ష నిర్వహిస్తామని, అందులో అర్హత సాధించిన విద్యార్థులకు మాత్రమే సీట్లు కేటాయిసామని తెలిపారు. రాయచోటి పాఠశాలలో 5వ తరగతికి 80 సీట్లు, 6వ తరగతి 39 సీట్లు, 7 తరగతికి 6 సీట్లు, కేవీపల్లి ఎస్టీ గురుకులంలో, పీలేరు గురుకుల పాఠశాలలో 5వ తరగతికి 80, 6వ తరగతికి 64, 7వ తరగతికి 55, 8వ తరగతికి 46, 9వ తరగతికి 46 సీట్లు ఉన్నాయని వివరించారు. పాత జిల్లాలోని విద్యార్థులు కూడా ఆన్‌లైన్ ద్వారా ఈనెల 25 లోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు ఈ 9441146908, 7382264994 నంబర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

కస్తూరిబా బాలికా విద్యాలయంలో..

సిద్దవటం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : కడప జిల్లాలోని 17 మండలాల్లో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో ప్రవేశానికి అర్హులైన విద్యార్థినుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా సమగ్ర శిక్ష అకాడమీ మానిటరింగ్ అధికారి వీరేంద్ర తెలిపారు. శనివారం ఆయన సిద్దవటంలో మాట్లాడుతూ జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి నిత్యానందరాజు ఆదేశాల మేరకు కేజీబీవీలో 6 నుంచి ఇంటర్ వరకు చదివేందుకు అర్హులైన బాలికలు ఈనెల 22 నుంచి ఏప్రిల్ 12వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వంద శాతం సీట్ల భర్తీ కోసం ఎంఈవోలు, పాఠశాల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు సమష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు.

విశ్వవిద్యాలయం తల్లిలాంటిది

● వైవీయూ వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు

కడప ఎడ్యుకేషన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): విశ్వవిద్యాలయం తల్లిలాంటిదని వైవీయూ వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు అన్నారు. శనివారం సాయంత్రం విశ్వవిద్యాలయంలోని తాళ్లపాక అన్నమాచార్య సెనేట్ హాల్లో ఆచార్యులు, సహాయ ఆచార్యులతో ఆయన సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రఘునాథరెడ్డి, ఆచార్యులు, సహ, సహాయ ఆచార్యులు పాల్గొన్నారు.

మైనర్లకు బైక్ ఇస్తే తల్లిదండ్రులే బాధ్యులు

పులివెందుల రూరల్,మార్చి 22 (ఆంధ్రజ్యోత): మైనర్లకు బైక్ ఇస్తే తల్లిదండ్రులను బాధ్యులుగా చేర్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సీఐ హాజీవలి హెచ్చరించారు. శనివారం పట్టణంలో ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ ఆదేశాలతో డీఎస్పీ మురళీనాయక్ ఉత్తర్వులపై స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. పట్టణంలో మైనర్లు నడుపుతున్న వాహనాలను సీజ్ చేశారు. వారి తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. నూతన చట్టాల గురించి వివరించారు.

ఇడుపులపాయలో వర్షం



ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో కురుస్తున్న వర్షం

వేంపల్లె, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): కొద్ది రోజులుగా ఎండలు మండుతున్నాయి. వేసవి తాపం రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం 2.40 గంటల సమయంలో హఠాత్తుగా ఆకాశం మేఘావృతమై వాతావరణం చల్లబడింది. ట్రిపుల్‌ఐటీ చుట్టుపక్కల జల్లులు కురిశాయి. ఇడుపులపాయ కొండలు మేఘావృతం అయి కనిపించాయి. సుమారు పది నిమిషాల పాటు వర్షం కురవడంతో విద్యార్థులు, ఉద్యోగులు వర్షంలో తడుస్తూ కేరింతలు కొట్టారు. పది నిమిషాల తర్వాత వాతావరణం యథాస్థితికి చేరుకుంది.

వృద్ధులను నమ్మించి.. చోరీలకు పాల్పడే దొంగ అరెస్టు

ఎర్రగుంట్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): వృద్ధులను నమ్మించి దొంగతనాలకు పాల్పడుతున్న దొంగను శనివారం పోలీసు లు అరెస్టు చేశారు. ఎర్రగుంట్ల అర్బన్ సీఐ నరేష్ బాబు వివరాల మేరకు.. ఖాజీపేటకు చెందిన ఖాసీంపీరా మట్కా, క్రికెట్ బెట్టింగులు ఆడుతూ అప్పులపాలయ్యాడు. అప్పులి చ్చిన వారు ఒత్తిడి ఎక్కువ కావడంతో.. ముసలివారిని నమ్మించి బంగారు చోరీచేసేవాడు. ఈ నేపథ్యంలో మార్చి 9వ తేదీ చిన్నమాచుపల్లెకు చెందిన మహబూబ్‌బీ అనే వృద్ధురాలితో మీ కోడలు బంధువునంటూ నమ్మించి చేతిలోని ఉంగరం చోరీ చేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శనివారం ఎర్రగుంట్ల ఎస్‌బీఐ వద్ద దొంగను అరెస్టు చేసి.. కోర్టుకు హాజరు పరచినట్లు సీఐ తెలిపారు.

హాకీకోచ్‌పై దాడి.. కేసు నమోదు

పులివెందుల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): పులివెందుల హాకీ అకాడమీలో కోచ్‌గా పనిచేస్తున్న రవిపై స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఇన్ చార్జి శేఖర్ దాడి చేశారు. ఈ మేరకు అర్బన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు సీఐ నరసింహులు పేర్కొ న్నా రు. వివరాల మేరకు... హాకీ గ్రౌండ్‌లో శిక్షణ ముగిసిన అనం తరం విద్యార్థులను ఇంటికి తీసుకెళ్లేందుకు కొందరు తల్లిదం డ్రులు అక్కడకు వచ్చారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోకి ఎందుకు పేరెంట్స్‌ను రానిచ్చావని రవిపై శేఖర్ చిందు లేశాడు. దీంతో రవి పేరెంట్స్ శిక్షణ ఎలా ఉందని అడిగి తెలుసుకునేందుకు వచ్చారని సమాధానమిచ్చారు. అక్కడ నుంచి రవి పైఅధికా రులకు విషయాన్ని వివరించారు. ఇంతలో శేఖర్ అక్కడకు వచ్చి పక్కనే ఉన్న హాకీస్టిక్‌తో రవిపై దాడి చేసి చేతిపై, కాలిపై బ్యాట్‌తో కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు. శేఖర్‌కు 41 నోటీసు అందించి విచారించి అరెస్టు చేసినట్లు తెలిపారు.

చెట్టుపై పిడుగు... చెలరేగిన మంటలు



ముద్దనూరు మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మండలంలో శనివారం సాయంత్రం ఉరు ములు, మెరుపులతో అకాలవర్షం పడింది. సాయంత్రం 4గంటల నుంచి భారీగా ఉరుములు, మెరుపులతో తేలిక పాటి వర్షం కురిసింది. దీంతో రోడ్ల పై వర్షపు నీళ్లు ప్రవహించాయి. కాగా చిం తకుంట గ్రామంలో పొలాలలోని టెంకా య చెట్టుపై పిడిగు పడటంతో మంట లు చెలరేగాయి. అయితే ఆ సమ యంలో అక్కడ ఎవ్వరూ లేకపో వడం తో ఎటువంటి ప్రమాదం జరుగలేదు.

వైవీయూ వసతిగృహాల తనిఖీ

కడప ఎడ్యుకేషన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): యోగివే మన విశ్వవిద్యాలయం వసతి గృహాలను ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు శనివారం మధ్యాహ్నం అకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల డైనింగ్ హాల్, కిచెన్, ఆహార పదార్థాల తయారీని ప్రత్యక్షంగా పరిశీ లించారు. భోజనం, కూరలు రుచికరంగా ఉన్నాయా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపల్ రఘునాథ్‌రెడ్డితో కలిసి భోజనం తిని సంతృప్తి వ్యక్తం చేశారు. కిచెన్ నిర్వహణ అత్యంత పరిశుభ్రంగా ఉండా లని సిబ్బందికి ఆదేశించారు.

ఇంటాక్ జాతీయ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడిగా చిన్నపరెడ్డి



ఇంటాక్ నూతన చైర్మన్, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడిని అభినందిస్తున్న పూర్వ చైర్మన్ గుప్త

కడప ఎడ్యుకేషన్, మార్చి 22: భారతీయ జాతీయ కళా సంస్కృతి వార సత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) జాతీయ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడిగా కడప ఇంటాక్ చాప్టర్ కన్వీ నర్ లయన్ కె.చిన్నపరెడ్డి ఎన్నికయ్యారు. ఈనెల 21న న్యూఢిల్లీలోని లోది ఎస్టేట్‌లో ఓట్ల లెక్కింపు జరిగింది. ఇదు లో చిన్నపరెడ్డికి మంచి మెజార్టీ లభించడంతో ఆయనను ఇంటాక్ జాతీయ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికల అధికారులు ప్రకటించారు. విభజన అనంతరం ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి జాతీయ గవర్నింగ్ కౌన్సిల్‌కు తెలు గు వ్యక్తి సభ్యుడిగా ఎన్నిక కావడం ఇదే తొలిసారి కావడం విశేషం.

జాతీయ డ్రైవర్ల కమిషన్ ఏర్పాటు చేయాలి

కడప మారుతీనగర్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): డ్రైవర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జాతీయ డ్రైవర్ల కమిషన్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఆల్ ఇండియా సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అన్వర్‌బాష, కార్యదర్శి మహ్మద్‌బాష కేంద్రప్రభుత్వాన్ని కోరారు. డ్రైవర్ల భవిష్యత్తు కోసం ఆల్ ఇండియా సేఫ్టీ డ్రైవర్స్ అసోసియే షన్ ఆధ్వర్యంలో శనివారం న్యూ ఢిల్లీలో నిరసన కార్య క్రమం నిర్వహించారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కుటుంబ పోషణ నిమిత్తం పలు వాహనాల డ్రైవర్లు పొట్ట చేతపట్టుకుని రోడ్లపై వాహ నాలు నడు పుతున్నారన్నారు. వారంతా తిరిగి సురక్షితంగా ఇంటికి చేరతారనే గ్యారం టీలేని జీవితాలను గుడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్ల కుటుంబాల పోషణకు వీలుగా ప్రత్యేకంగా జాతీయస్థాయిలో డ్రైవర్ల కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు.

ఎన్‌ఎల్‌ఎస్‌ఏ పథకాలపై అవగాహన అవసరం

కడప రూరల్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): జాతీయ న్యాయసేవాధికార సంస్థ అమలు చేస్తున్న పథకాలపై పారాలీగల్ వాలంటీర్లు అవగాహనను పెంపొందించుకొని క్షేత్రస్థాయిలో ప్రజలకు అందేలా చూడాలని డీఎల్ఎస్ఏ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి బాబాఫక్రుద్దీన్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయసేవా సదన్‌లో పారాలీగల్ వాలంటీర్లకు ఎన్ఎల్ఎస్ఏ పథకాలు, చట్టాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ పారాలీగల్ వాలంటీర్లు పథకాల ప్రయోజనాలను అర్హులకు అందేలా చూడాలన్నారు. అలా గే ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నీటిని అవసరం ఏరకు వినియోగించాల న్నారు. ట్రైనీ న్యాయమూర్తులు ఎం.చంద్రశేఖర్, కె.సురేంద్రనాద్, పి.తేజసాయి, చీఫ్‌లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్.హరిబాబు, పారీలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

దస్తగిరి భార్యపై దాడి కేసులో ఇద్దరు మహిళల అరెస్టు

పులివెందుల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మాజీమంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్ దస్తగిరి భార్య షబానాపై దాడి కేసులో ఇద్దరు మహిళలను పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం తొండూరు మండలం మల్లేల గ్రామానికి చెందిన కులుసుం, పర్వీన్‌లకు శనివారం తొండూరు పోలీస్‌స్టేషన్‌లో హాజరుకావాలని పోలీసులు 41 నోటీసు అందించారు. ఈ మేరకు వీరు శనివారం తొండూరు పోలీస్‌స్టేషన్‌కు విచారణకు హాజర య్యారు. విచారణ అనంతరం వీరిని పోలీసులు అరెస్టు చేశారు. ఇదిలా ఉండగా దస్తగిరి భార్య షబానాతో కలసి నాలుగురోజుల క్రితం తొండూరులో బంధువుల ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా ఇద్దరు మహిళలు తనపై దాడికి పాల్పడ్డారని, చంపేస్తామని బెదిరించారని షబానా ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా శనివారం ఇద్దరిని అరెస్టు చేశారు. ఈ విషయాన్ని ఎస్ఐ చిన్నపెద్దయ్యను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా 41 నోటీసు ఇచ్చినపుడే అరెస్టు చేసినట్లు భావించవచ్చన్నారు. అరెస్టు చేశారా అని ప్రశ్నించినప్పటికి ఆయన మరోమారు 41నోటీసు ఇచ్చినపుడే వారిని అరెస్టు చేసినట్లు అని సమాధానం ఇచ్చారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే.. భారీ మూల్యం చెల్లించాల్సిందే

● సెల్‌ఫోను డ్రైవింగ్, నో డ్రైవింగ్ లైసెన్స్‌కు రూ.10వేలు ● మైనర్లు డ్రైవింగ్ చేస్తే.. కౌన్సెలింగ్‌తో పాటు జరిమానా



కడప క్రైం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగు తున్నాయి. ఈ ప్రమాదాల్లో పెద్ద చిన్న తేడా లేకుండా ప్రాణాలు కోల్పోతున్నారు. ముఖ్యంగా యువత ఎక్కువగా ప్రమాదాల్లో మృత్యువాత పడుతూ కన్న తల్లిదండ్రులకు కడుపుకోత మిగిలిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన నిబంధనలు అమలు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా రోడ్డు నిబంధనలు పాటించని వారికి ఈ నెల 1వ తేదీ నుంచే భారీగా జరిమానాలు విధించేందుకు నిర్ణయించిది. దీనిపై రవాణాశాఖ ఆధ్వర్యంలో వాహనదారులందరికీ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. అలాగే ఫ్లెక్సీల ద్వారా ఆటోలకు స్టిక్కర్లు అతికించి అవగాహన కల్పిస్తున్నారు. ప్రస్తుతానికి హెల్మెట్, రాంగ్ పార్కింగ్, సెల్‌ఫోను డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్‌లకు సంబంధించి ఇప్పటి వరకు విధిస్తున్న జరిమానాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఇకపై ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనదారుడు భారీ మూల్యం చెల్లించు కోవాల్సిందే. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో ఎన్‌ఫోర్స్‌మెంటు రంగంలోకి దిగనుంది. కేంద్రప్రభుత్వం అమోదించిన కొత్త మోటరు వెహికల్ చట్టం రూపొందించిన జరిమానాలను అమలు చేయడానికి సిద్ధమవుతున్నారు.

రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మారుద్దాం...



కడప క్రైం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాను రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ పోలీసుశాఖకు సహ కరించాలని జిల్లా ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ ప్రజలకు సూచించారు. శనివారం స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నిబంధనలు, ఎంవీ యాక్ట్ ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. హెల్మెట్, సీటుబెల్టు ధరించి ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. గ్రామాల సందర్శన సమయంలో నిర్వహించే గ్రామ సభల్లో రోడ్డుభద్రతపై ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

నిబంధనలు పాటించకపోతే..

కొంత మంది యువత స్పోర్ట్స్ బైకులతో రోడ్లపై ఇష్టానుసారంగా వేగంగా నడుపుతున్నారు. వీరు ప్రమాదాలకు గురి కావడమే కాకుండా ఎదుటి వారి ప్రాణాలను బలిగొంటున్నారు. ఇలాంటి వారిని గుర్తించి ఒకేసారి రూ.10వేలు జరిమానా విధించనున్నారు.

● డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనం నడిపితే రూ.5వేల నుంచి 10వేల వరకు జరిమానా తప్పదు.

● హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపితే రూ.వెయ్యి, ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ లేకుండా నడిపితే మొదటిసారి రూ.2వేలు, రెండోసారి పట్టుబడితే రూ.4వేలు జరిమానా తప్పదు.

● పొల్యూషన్ ధ్రువపత్రం లేకుంటే రూ.1500, వాహన డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోను వాడితే రూ.1500 మొదటిసారి, రెండోసారి రూ.10వేలు జరిమానా తప్పదు.

● ఆటోడ్రైవర్లు యూనిఫాం లేకుండా మొదటిసారి అయితే రూ.150, రెండోసారి అయితే రూ.300 తప్పదు.

● సీటు బెల్టు ధరించకుండా వాహనం నడిపితే డ్రైవరుకు రూ.వెయ్యి, ప్రయాణికుడికి మరో వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తారు.

● వాహనాలు రిజిస్ట్రేషన్ లేకున్నా, ఫిట్‌నెస్ లేకండా వాహనం నడిపితే రూ.2వేలు మొదటిసారి, రూ.5వేలు రెండోసారి జరిమానా తప్పదు. త్రిబుల్ రైడింగ్‌కు రూ.వెయ్యి జరిమానా తప్పదు అంటూ... పెరిగిన చార్జీలకు సంబంధించి సమాచారం వాహనదారులకు కడప ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పిస్తూ వస్తున్నారు.

మార్పు వచ్చేనా.

వాహనదారుడు ట్రాఫిక్ నియమాలు తెలిసినప్పటికీ కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కొంతమంది తల్లిదండ్రులు మైనర్లు అయిన వారి బిడ్డలకు వాహనాలు ఇస్తు న్నారు. ఒక వేళ పోలీసులు పట్టుకున్నా మైనరే కాబట్టి కౌన్సెలింగ్ చేస్తూ వస్తున్నారు. ఇకపై అలా కాకుండా మైనర్లు పట్టుబడితే మొదట కౌన్సెలింగ్, తరువాత కేసులు నమోదు చేయనున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం.



కొత్త జరిమానాలపై ప్రతి వాహనదారుడికి అవగాహన కల్పించే లా ఫ్లెక్సీలను, ఆటోకు స్టిక్కర్లను అతికిస్తున్నాం. కొన్ని సర్కిళ్లలో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రస్తుతం నిబంధనలు పాటించని వారికి కొత్త జరిమానాలు వేయకుండా అవగాహన కల్పిస్తున్నాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలో కొత్త జరిమానాలు వేయనున్నాం. వాహనదారులతో పాటు వారి కుటుంబ సభ్యులకు అవగాహనకల్పిస్తూ పోలీసులకు సహకరించాలని కోరుతున్నాం.

-జావేద్, కడప ట్రాఫిక్ సీఐ

రాష్ట్రస్థాయి యూత్ పార్లమెంట్‌కు పదిమంది ఎంపిక



విజేలకు బహుమతులు అందజేస్తున్న నెహ్రూయువ కేంద్ర జిల్లా యుజజన అధికారి మణికంఠ

కడప మారుతీనగర్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): భారత ప్రభుత్వ క్రీడా, యుజన వ్యవహారాల శాఖ, నెహ్రూ యువకేంద్ర ఆత్వర్యంలో 'వన్‌నేషన్ వన్ ఎలక్షన్' అనే అంశంపై కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో యువతకు ఉపన్యాస పోటీలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి జిల్లా స్థాయిలో నిర్వహించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ ఉపన్యాస పోటీలలో పదిమందిని ఎంపిక చేసినట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి మణికంఠ వెల్లడించారు. వెంకటసాహిత్య, షేక్ అమీషానాజ్, ప్రొద్దుటూరు దస్తగిరిబాష, జేపీ సంజన, షేక్ అర్షియా అహ్మద్, మహమ్మద్ కౌసర్, ఆకుల కంబగిరిస్వామి, కె.వెంకటసాయినాథ్‌రెడ్డి, హేమంత్‌కుమార్, వివేకానందరెడ్డి ఎంపికయ్యారని వీరు రాష్ట్ర స్థాయి యూత్ పార్లమెంట్ ఉపన్యాస పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి నగదు బహుమతులు అందజేశారు.


వైసీపీ పాలకమండలికి టీడీపీ షాక్

● కమిషనర్ సహా టీడీపీ కౌన్సిలర్లు గైర్హాజరు ● అక్కడే బైఠాయించి నిరసన తెలిసిన చైర్‌పర్సన్ ● సాయంత్ర వెళ్లి సర్దిచెప్పిన కమిషనర్

ప్రొద్దుటూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో వైసీపీ పాలకమండలికి టీడీపీ షాక్ ఇచ్చింది. శనివారం ఏర్పాటు చేసిన మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశానికి మున్సిపల్ కమిషనర్‌తో సహా అధికారులు, టీడీపీ కౌన్సిలర్లు హజరుకాలేదు. దీంతో వైసీపీకి చెందిన చైర్‌పర్సన్‌తో సహా 21 మంది కౌన్సిలర్ల మెజారిటీ ఉన్నా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించలేకపోయారు. మొదట మున్సిపల్ ఆర్డీకి ఫోన్ చేసి అధికారులకు అరగంట సమయం ఇస్తున్నామని అప్పటివరకు సభ వాయిదావేస్తామని చైర్‌పర్సన్ భీముని పల్లె లక్ష్మీదేవి ప్రకటించి సమావేశ మందిరం నుంచి కిందకు వచ్చి వైఎస్ విగ్రహం వద్ద బైఠాయించారు. అరగంట దాటినా కమిషనర్ రాకపోవడంతో మున్సిపల్ కమిషనర్ అధికారపార్టీకి తొత్తుగా వ్యహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని, ఆయన వచ్చేవరకు ఇక్కడే ఉంటామని ఆమె ప్రకటించారు. మధ్యాహ్నం అక్కడే భోజనాలు తిన్నారు. ఎన్నిరోజులైనా ఇక్కడే ఉండి నిరసన చేపడతామని చైర్‌పర్సన్ హెచ్చరించారు. దీంతో సాయంత్రం 5.30 గంటలకు కమిషనర్ మల్లికార్జున మున్సిపల్ కార్యాలయానికి వచ్చి ఆందోళన చేస్తున్న వైసీపీ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి, వైస్ చైర్మన్లు బంగారు రెడ్డి ఖాజా, కౌన్సిలర్లతో మాట్లాడారు. కమిషనర్‌గా తన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకో కుండానే సమావేశం ఏర్పాటు చేశారన్నారు. దీనికి తోడు తాను అస్వస్థతకు గురయ్యాన న్నారు. ఇందుకు వైసీపీ సభ్యులు మాట్లాడుతూ.. మీరు రాకున్నా డెలిగేట్ కమిషనర్‌ను పంపించి సమావేశం నిర్వహించి ఉండవచ్చన్నారు. ఇరువురి మధ్య వాదనలు సాగి అనంతరం ఈ సమావేశాన్ని సోమవారం సాయంత్రం 4 గంటలకు ఇదే అజెండాతో పెట్టి మళ్లీ 29న సాధారణ సమావేశం నిర్వహించేలా అంగీకరించారు. దీంతో ఉదయం 11 నుంచి సాయంత్రం 7 గంటలవరకు సాగిన హైడ్రామాకు తెరపడింది. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా డీఎస్పీ భావనతో సహా సీఐలు రామకృష్ణారెడ్డి, గోవిందరెడ్డి, బాల మద్దిలేటి, దేవ కిరణ్‌కుమార్, ఎస్ఐలు సంజీవ్‌రెడ్డి, శ్రీనువాసులు, ధనుంజయుడు పర్యవేక్షించారు.

రాయలసీమ గ్రామీణ జీవితాన్ని పాలగిరి కథల ఆవిష్కరించాయి

● నల్లరేగడి నేలల్లో కథ సంపుటి ఆవిష్కరణ సభలో వక్తలు



నల్లరేగడి నేలల్లో కథల సంపుటిని ఆవిష్కరిస్తున్న రచయితలు ప్రముఖులు

ప్రొద్దుటూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): రాయలసీమ గ్రామీణ జీవితాన్ని పాలగిరి విశ్వప్రసాద్ కథలు ఆవిష్కరించాయని కథా రచయితలు సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి, వేంపల్లి షరీఫ్‌లు కొనియాడారు. చికాగో సాహితీ మిత్రుల ఆధ్వర్యంలో ప్రముఖ కథా రచయిత దాదాహయాత్ అధ్యక్షతన స్థానిక వసం తపేటలోని తొగవీరక్షత్రియ కల్యాణ మండపంలో పాలగిరి విశ్వప్రసాద్ రచిం చిన నల్లరేగడి నేలల్లో అనే కథ సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ఈ కథ లను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాయలసీమలో ముఖ్యంగా కడప జిల్లా లోని పెన్నానదీ తీరంలోని గ్రామీణ జీవితాలను కథలుగా అక్షరీకరించారన్నా రు. ప్రధానంగా విశ్వప్రసాద్ తన కథల్లో పాత్రలను సజీవంగా ఉంచేలా చూస్తారన్నారు. కథల్లో ఆయన వాడిన కడప జిల్లా పెన్నాతీరాన వున్న గ్రామీ ణ ప్రజల భాషా నుడికారాన్ని అద్భుతంగా పట్టుకున్నారన్నారు. ఆయన రాసిన చుక్కపొడిచింది కథ ఎప్పటికి గుర్తుండిపోతుందన్నారు. చరిత్రలో గొప్ప కథలుగా చెప్పుకున్నవన్నీ స్త్రీల జీవితాలే అయివుంటాయన్నారు. విశ్వప్రసాద్ కూడా స్త్రీల జీవితాలను చాలా లోతుగా పరిశీలించి రాశారన్నారు. రాయలసీమ నుంచి కథలు రాస్తే ప్రచురించని దశనుంచి ఆధునిక కథా సాహిత్యానికి రాయలసీమ కథలే ప్రాధాన్యతను సంతరించుకున్నాయన్నారు. సమావేశంలో మెట్టుపల్లి జయదేవ్, కథా రచయిత కుప్పిరెడ్డి పద్మనాభరెడ్డి, శతావధాని నరాల రామారెడ్డి, కవి బసవరాజు, వేణుగోపాల్, చంద్రమౌళీశ్వరరెడ్డి, రవిశంకర్‌రెడ్డి, రామ య్య, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై దాడికి పాల్పడ్డ వ్యక్తికి జైలు శిక్ష

బద్వేలు రూరల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎగువ బ్రాహ్మణ వీధిలో ఈ నెల 19న మహిళలపై దాడి చేసి గాయపరిచిన గురుతరుణ్ అనే వ్యక్తికి బద్వేలు కోర్టు వారు 14 రోజుల జైలు శిక్ష విధించినట్లు అర్బన్ సీఐ రాజగోపాల్ తెలిపారు. మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్ పర్యవే క్షణలో అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ సిబ్బందితో కలిసి నిందితున్ని అరెస్టు చేసి శనివారం కోర్టులో హాజరు పరచగా నిందితుడికి కోర్టు శిక్ష విధించ డంతో కడప సెంట్రల్ జైలుకు రిమాండ్‌కు పంపడం జరిగిందని తెలిపారు.

నడి రోడ్లపై ట్రాన్స్‌ఫార్మర్లు

తక్కువ ఎత్తులో... కాల్వలపై.... ● రక్షణ కంచెలేని వైనం
ట్రాఫిక్‌కు అడ్డంగా దిమ్మెలు ● పర్యవేక్షణ లోపమే ● పట్టించుకోని అధికారులు



కాల్వపైనే నిర్మించిన ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె

మదనపల్లె టౌన్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఇరుకైన వీధులు, విస్తారమైన రోడ్లలో కూడా నడిరోడ్లపై ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసేశారు. నిబంధనల ప్రకారం ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసుకోవాలి. కొందరు ప్రైవేటు భవన యజమానులు నడిరోడ్లపై ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నారు. నిబంధనల ప్రకారం బహుళ అంతస్థుల భవనాలకు కేటాయించిన స్థలాల్లోనే ప్రైవేటు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసుకోవాలి. కానీ యాజమానులు ట్రాన్స్‌ఫార్మర్లను వీధుల్లో, మున్సిపల్ స్థలాల్లో తక్కువ ఎత్తులో ఏర్పాటు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. కొన్ని చోట్ల వీధులను ఆక్రమించి విద్యుత్‌స్థంబాలు, ఏర్పాటు చేయడమే కాక దిమ్మెలపై ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. పట్టణంలో బహుళ అంతస్థుల భవనాలు 90 దాకా వున్నాయి. ఇరుకైన వీధుల్లో మున్సిపాలిటీకి సమర్పించే బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. ప్రైవేటు సంస్థలు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు సొంత స్థలంలోనే నిర్మించాల్సి ఉంది. కానీ కొందరు భవన యజమానులు వారి స్థలాల్లో ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెలను నిర్మించకుండా ఏకంగా కాల్వలు దాటించి మున్సిపల్ స్థలాల్లో ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెలను నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో పట్టణంలో ఏర్పాటు చేస్తున్న ట్రాన్స్‌ఫార్మర్లతో రోడ్లు మరింత ఇరుకుగా మారి నిత్యం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. మరికొన్ని చోట్ల తక్కువ ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడం, వాటి చుట్టూ రక్షణ తీగలు ఏర్పాటు చేయకపోవడంతో అటుగా ప్రజలు వెళితే విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదం వుంది. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ ప్రమీల వివరణ ఇస్తూ మున్సిపల్ స్థలాల్లో ప్రైవేటు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయకూడదన్నారు. తాము ఎస్పీడీసీఎల్ అధికారులు, ఉన్నతాధికారులకు లేఖలు రాస్తామన్నారు. నిబంధనలు అతిక్రమించి మున్సిపల్ స్థలాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



సీటీఎం రోడ్డులో తక్కువ ఎత్తులో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్





సీటీఎం రోడ్డులో వంక పక్కన ట్రాన్స్‌ఫార్మర్లు

రైతును రాజుగా చూడడమే లక్ష్యం

● నియోజకవర్గంలో 2600 సేద్యపు కుంటల తవ్వకం
● తంబళ్లపల్లె టీడీపీ ఇన్‌చార్జి జయచంద్రారెడ్డి



పనులు ప్రారంభిస్తున్న తంబళ్లపల్లె టీడీపీ ఇన్‌చార్జి జయచంద్రారెడ్డి

ములకలచెరువు, మార్చి 22(ఆంధ్రజ్యోతి): రైతును రాజుగా చూడడమే ప్రభుత్వ లక్ష్యమని తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి అన్నారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శనివారం వేపూరికోట పంచాయతీ ఆర్‌ఎస్ కొత్తపల్లె రోడ్డు సమీపంలో ఉపాధి కింద పంట సంజీవిని సేద్యపు కుంటల తవ్వకం పనులకు భూమి పూజ చేసి ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ వేసవిలో సేద్యపు కుంటతో భూగర్భజలాలు వృద్ధి చెంది రైతులకు ఉపయోగపడతాయన్నారు. నియోజకవర్గంలో 2600 సేద్యపు కుంటలు ఉపాధి కింద తవ్వకం చేపట్టామన్నారు. హంద్రీ - నీవా లైనింగ్ పనులు పూర్తయితే చెరువులకు జలాలను మళ్లించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. అనంతరం ఉపాధి కూలీలకు ఓఆర్‌ఎస్, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డ్వామా ఏపీడీ మధుబాబు, ఎంపీడీఓ హరినారాయణ, ఏపీఓ నారాయణస్వామి, టీడీపీ జిల్లా కార్యదర్శి యర్రగుడి సురేష్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కేవీ రమణ, బీజేపీ నేత గోపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు జయరాంరెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి, నేతలు మూగి రవిచంద్ర, మార్కిరి ఆంజనేయరెడ్డి, ఎల్‌ఐసీ భాస్కర్‌రెడ్డి, మస్తాన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, ఫజులు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

జాతరలో డీజే, రికార్డింగ్ డ్యాన్సులు నిషేధం



ఆలయం వద్ద మాట్లాడుతున్న సీఐ, ఎస్‌ఐలు

వాల్మీకిపురం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): గుంటి గంగమ్మ దేవత అమ్మవారి జాతర మహోత్సవాల్లో డీజేలు, రికార్డింగ్ డ్యాన్సులు నిషేధమని సీఐ ప్రసాద్‌బాబు హెచ్చరించారు. చింతపర్తి గ్రామం బాహుదా నది ఒడ్డున వెలసిన గుంటి గంగమ్మ దేవత అమ్మవారి జాతర మహోత్సవాలు 27 నుంచి రెండు రోజులు జరగనున్నాయి. ఈనేపథ్యంలో శనివారం సీఐ ప్రసాద్‌బాబు, ఎస్‌ఐ చంద్రశేఖర్ ఆలయ పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులతో చర్చించిన సీఐ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో జాతర ఉత్సవాలు చేసుకోవాలన్నారు. డీజే డ్యాన్సులు, రికార్డింగ్ అశ్లీల నృత్యాలు ప్రదర్శనలు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జాతర జరిగే రెండు రోజులు ప్రజలంతా ఐక్యంగా సందడి వాతావరణం నడుమ ఉత్సాహంగా చేసుకోవాలన్నారు. జాతర సమయాన జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు ప్రత్యామ్నాయంగా హైవేపై వాహనాలు మళ్లించే చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

డప్పు కళాకారుల సమస్యలు పరిష్కరించాలి

ములకలచెరువు, మార్చి 22(ఆంధ్రజ్యోతి): డప్పు కళాకారుల సమస్యలు పరిష్కరించాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మంచాల హరికుమార్, ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక రైల్వేగేటు సమీపంలో శనివారం జరిగిన డప్పు కళాకారుల సమావేశంలో వారు మాట్లాడుతూ డప్పుకళాకారులకు మూడు సెంట్ల ఇంటి స్థలాలు, వ్యవసాయానికి యోగ్యమైన వ్యవసాయ భూములను కేటాయించాలన్నారు. రూ.7వేలు పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి అంజనప్ప, నేతలు రెడ్డెప్ప, వెంకటరమణనాయుడు, బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు సోమశేఖర్ పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

బి.కొత్తకోట, మార్చి 22(ఆంధ్రజ్యోతి): బి.కొత్తకోట మండలం సూరపువారిపల్లె వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. నామాలపల్లెకు చెందిన బి.వెంకట్రమణ, పి.వెంకట్రమణ ద్విచక్రవాహనంలో బి.కొత్తకోట వైపు వస్తుండగా ఎదురుగా వస్తున్న కర్ణాటకకు చెందిన ఓ కారు ఢీకొట్టింది. వాహనం సహా దూరంగా ఎగిరి పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. వీరిద్దరినీ బి.కొత్తకోటలో ప్రథమచికిత్స అనంతరం మదనపల్లె ఏరియా ఆస్పత్రికి తరలించారు.

ఉపాధి పథకం పేదప్రజలకు వరం

నిమ్మనపల్లి, మార్చి 22(ఆంధ్రజ్యోతి): ఉపాధి పథకం పేద ప్రజలకు వరం అని టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటరమణ పేర్కొన్నారు. ప్రపంచ జలవరుల దినోత్సవం సందర్భంగా మండలంలో ఉపాధి ద్వారా మంజూరైన ఫారంపాండ్‌లను ప్రారంభించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆదేశాలతో వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు రైతుల భూముల్లో దాదాపు 1.50లక్షల ఫారంపాండ్‌లను తవ్వేలా చర్యలు చేపట్టిందన్నారు. ప్రతి పంచాయతీకి 25ఫారంపాండ్‌లను తవ్వేందుకు అనుమతులు వచ్చాయన్నారు. నిమ్మనపల్లి, రాచవేటివారిపల్లి పంచాయతీల్లో ఫారంపాండ్‌లకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఇప్పటికే సీసీ రోడ్లు, రైతులు, పాడిఆవుల కోసం గోకులం షెడ్‌లను నిర్మించామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ రమేష్, మాజీ సర్పంచ్ మల్లప్ప, ఆర్‌జేవెంకటేష్, విజయ్, హరి, జనసేన మండల అధ్యక్షుడు ప్రదీప్, తోటకల్యాణ్ పాల్గొన్నారు.

నియామకాలు నిలిపివేయాలి



మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ శ్రేణులు

పీలేరు, మార్చి 22(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ అమలయ్యే వరకు రాష్ట్రంలో అన్ని ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని ఎంఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశ్వనాథ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వర్గీకరణను అసెంబ్లీ, క్యాబినెట్ ఆమోదించడంతో శనివారం కేవీపల్లెలో ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వర్గీకరణ అమలయ్యే వరకూ ఉద్యోగ నియామకాలు, పదోన్నతులను నిలిపేస్తే దశాబ్దాలుగా అన్యాయానికి గురైన వారికి న్యాయం జరుగుతుందన్నారు. వర్గీకరణ కోసం అవిశ్రాంత పోరాటం చేసిన మందకృష్ణ మాదిగను మాదిగ జాతి గుర్తుంచుకుంటుందన్నారు. ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ శ్రేణులు అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. నేతలు దుడ్డు రామకృష్ణ మాదిగ, గండికోట వెంకటేశ్, సందిపోగుల రాము, వెంకటాచలపతి, ముల్లంగి రెడ్డప్ప, వెంకట రమణ, రవీశ్వర, శ్రీరాములు, ఆదినారాయణ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు ఆన్‌లైన్ పరీక్షలు



ఆన్‌లైన్ పరీక్ష వివరాలు తెలుపుతున్న సూపర్‌వైజర్లు

కలికిరి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మూడు రోజులుగా అంగన్‌వాడీ కార్యకర్తలకు పోషణ్ బీ-పఢాయి బీ పేరుతో జరుగుతున్న శిక్షణ శనివారంతో ముగిసింది. అనంతరం కార్యకర్తలకు ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించారు. పుట్టినప్పటి నుంచి ఆరేళ్ల వయసు వచ్చే వరకూ చిన్న పిల్లల్లో అంగవైకల్యం వున్న వారిని గుర్తించడంలో పాటించాల్సిన మెలకువలపై అవగాహన కల్పించారు. మొదటి రోజు అంగవైకల్యంపై వారికున్న పరిజ్ఞానాన్ని గుర్తించేందుకు ప్రీ టెస్ట్ నిర్వహించారు. శిక్షణ అనంతరం శిక్షణ పొందిన తరువాత వారిలో వున్న సామర్థ్యాన్ని గుర్తించేందుకు పోస్ట్ టెస్ట్ నిర్వహించారు. కార్యకర్తల మొబైల్ ఫోన్‌ల ద్వారా ఈ పరీక్షను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఆర్.అరుంధతి, రెడ్డిసర్తాజ్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన అంగన్వాడీల శిక్షణ

తంబళ్లపల్లె, మార్చి 22(ఆంధ్రజ్యోతి): మండలంలో అంగన్వాడీ టీచర్లకు నిర్వహిస్తున్న శిక్షణ ముగిశాయి. కన్నెమడుగు, గోపిదిన్నె హైస్కూళ్లలో సీడీపీఓ నాగవేణి ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రాధమ్మ, కుసుమ, ధనలక్ష్మీ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రంలో...

పెద్దతిప్పసముద్రం మార్చి 22 (ఆంధ్రజ్యోతి): బి.కొత్తకోట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని పెద్దతిప్పసముద్రంలో అంగన్‌వాడీ కార్యకర్తల శిక్షణ ముగిసింది. కార్యక్రమాన్ని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు నాగరత్నమ్మ, జయరాణి పర్యవేక్షించారు.

కేజీబీవీకి దరఖాస్తుల ఆహ్వానం

తంబళ్లపల్లె, మార్చి 22(ఆంధ్రజ్యోతి): కేజీబీవీలో 2025-26 విద్యా సంవత్సరానికి 6, 8వ తరగతుల్లో మిగిలిన సీట్లు, ఇంటర్ బైపీసీలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బి.సుమతి పేర్కొన్నారు. బడి బయట పిల్లలు, అనాధలు, డ్రాపౌట్స్(బడి మానేసిన విద్యార్థులు), పేద, ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అర్హులైన బాలికలు WWW.https//apkgbv.apcfss.inసైట్‌లో ఏప్రిల్ 11వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే పరిగణించబడతాయన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా సమాచారం అందించడం, పాఠశాల నోటీసు బోర్డులో ప్రకటిస్తామన్నారు.

బెట్టింగులకు పాల్పడితే కేసులు : సీఐ

వాల్మీకిపురం, మార్చి 22(ఆంధ్రజ్యోతి): క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతూ పట్టుబడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వాల్మీకిపురం సీఐ ప్రసాద్‌బాబు హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాల్మీకిపురం, గుర్రంకొండ మండలాల్లో క్రికెట్ బెట్టింగ్‌లపై గట్టి నిఘా పెట్టామన్నారు. ఐపీఎల్, ఇతరత్రా దేశాల క్రికెట్ బెట్టింగుల మాయలో పడి ఎందరో జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారని ఒక్కసారి బెట్టింగ్ యాప్‌ల ద్వారా కుటుంబాలకు ఎదురయ్యే నష్టాలు గుర్తు చేసుకుని యువత మంచి మార్గంలో నడుచుకోవాలన్నారు. బెట్టింగులకు పాల్పడి ఒకరు పట్టుబడినా వారి వెంబడి ఉండే బుకీలు, సెల్‌ఫోన్ యాప్‌ల ద్వారా బెట్టింగుల వ్యవహారం నడిపే ఏ ఒక్కరినీ విడిచిపెట్టే ప్రసక్తే ఉండదన్నారు. ప్రత్యేక బృందాలతో క్రికెట్ బెట్టింగ్‌పై నిఘా పెట్టామని, ఎక్కడికక్కడే బెట్టింగ్ వ్యవహారాలను అరికడతామన్నారు.

బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు

రామసముద్రం, మార్చి 22(ఆంధ్రజ్యోతి): అక్రమ సంపాదన కోసం యువత ఆన్‌లైన్ గేమ్, క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్‌ఐ రవికుమార్ పేర్కొన్నారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఐపీఎల్ క్రికెట్ ప్రారంభం అవుతున్న సందర్భంగా బెట్టింగ్‌ల జోలికి వెళ్లకుండా ఉండాలన్నారు. బెట్టింగ్ మోజులో తల్లిదండ్రులకు తెలియకుండా డబ్బు పోగొట్టుకుని దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యలు చేసుకోవడమో లేక నేరాలకు పాల్పడడమో చేస్తున్నారని ఎస్‌ఐ వివరించారు.

పీ4 పేరుతో ఆస్పత్రిని అమ్మేస్తున్నారు



డాక్టర్‌తో మాట్లాడుతున్న సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి

మదనపల్లె అర్బన్, మార్చి 22 (ఆంధ్ర జ్యోతి): ప్రభుత్వం పీ4 పద్ధతిలో మెడికల్ కళాశాల మార్పులో భాగంగా మదనపల్లె ప్రభుత్వ ఆస్పత్రిని కూడా కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తున్నట్లు సీపీఐ నేతలు కృష్ణప్ప, సాంబశివ, మురళి ఆరోపించారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఆస్పత్రిలో 14మంది డాక్టర్లు ఉన్నారని గతంలో 75 మంది సేవలందించేవారని తెలిపారు. బడ్జెట్లో కూడా డబ్బు తగ్గించడంతో ఆస్పత్రిలో మెడిసిన్ కూడా కరవైయిందన్నారు. పేదలు ప్రైవేట్ మెడికల్ స్టోర్‌నుంచి మందులు కొనుగోలు చేసే పరిస్థితి ఇక్కడ నెలకొందన్నారు. ఆస్పత్రి సిబ్బంది కూడా ఇదిప్రభుత్వ ఆస్పత్రా, పీ4 పద్ధతుల్లో ప్రైవేటు వాళ్లకు అప్పగించారా అనేది అర్థం కావడం లేదంటున్నారన్నారు. కడుపునొప్పితో గర్భిణి ఆస్పత్రికి వచ్చినా తిరుపతికి రెఫర్ చేయడం కన్నా దారుణం ఉంటుందా అని ప్రశ్నించారు. మదనపల్లె ప్రభుత్వ ఆస్పత్రి నాశనం కావడానికి చివరి దశకు చేరుకుందన్నారు. ఇది జిల్లా ఆస్పత్రిగానే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నేతలు నెడ్డి, సూరి, తదితరులు పాల్గొన్నారు.

'ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లా'



విలేకర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె టౌన్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలు, అవసరాలను అసెంబ్లీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. శనివారం టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అసెంబ్లీలో మదనపల్లె అభివృద్ధి, మైనారిటీ, వక్ఫ్ ఆస్తులు, విద్య అంశాలపై మాట్లాడానన్నారు. మదనపల్లెలో ట్రాఫిక్ సమస్య, ప్రభుత్వాస్పత్రి, బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానన్నారు. మదనపల్లె-నిమ్మనపల్లె, మదనపల్లె-రామసముద్రం డబుల్‌రోడ్ల నిర్మాణం, మదనపల్లెలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని కోరామన్నారు. ప్రభుత్వ, డీకేటీ భూముల రక్షణకు టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని కోరానన్నారు. రూ.2.5 కోట్ల నిధులు కాలనీ రోడ్ల కోసం తీసుకొచ్చామని, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ను కోరగా మరో రూ.10 కోట్లు రోడ్ల నిర్మాణాల కోసం మంజూరు చేస్తామన్నారు. వక్ఫ్, దేవదాయ భూములను ఆక్రమించిన వారిపై పీడీ యాక్టు పెట్టాలని ప్రతిపాదించామన్నారు. టౌన్‌బ్యాంకు చైర్మన్ విద్యాసాగర్, టీడీపీ అధికార ప్రతినిధి ఆర్‌జే వెంకటేశ్, బాలుస్వామి, సుధాకర్, నాగయ్య, చిన్నమహేష్, రెడ్డిస్వామి, నరసింహులు పాల్గొన్నారు.

పని ఒత్తిడి తగ్గించండి

● ఎంపీడీఓకు కార్యదర్శుల వినతి



ఎంపీడీఓకు వినతి పత్రం అందజేస్తున్న కార్యదర్శులు

ములకలచెరువు, మార్చి 22(ఆంధ్రజ్యోతి): పని ఒత్తిడి తగ్గించాలని శనివారం పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ హరినారాయణకు వినతి పత్రం అందజేశారు. స్థానిక కార్యాలయంలో ఎంపీడీఓను కలిసిన పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ పంచాయతీరాజ్ పరిధిలోని సుమారు 30 రకాల పనుల పర్యవేక్షణకే సమయం చాలడం లేదని, దీనికి తోడు సచివాలయ సిబ్బందితో కలిసి మరో 20 రకాల సర్వేలు చేయించడంతో పనిలో ఒత్తిడి పెరిగి సతమతమవుతున్నామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఆజాద్, సురేష్, సమరసింహారెడ్డి, ప్రశాంత్, రవి, శివప్రసాద్, రెడ్డిరాణి, లావణ్య, రాణి తదితరులు పాల్గొన్నారు.

నరసింహస్వామికి ప్రత్యేక పూజలు

గుర్రంకొండ, మార్చి 22(ఆంధ్రజ్యోతి): తరిగొండలో కొలువైన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే ఆయలంలో అర్చన, పంచామృతాభిషేకం, విశేష పూజలు చేశారు. అనంతరం ఉత్సవమూర్తులను వివిధ రకాల పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

ఆంజనేయస్వామికి విశేష పూజలు



కలకడ, మార్చి 22(ఆంధ్రజ్యోతి): బాట వారిపల్లెలో కొలువైన పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం స్వామి వారికి విశేష పూజలు చేశారు. వేకువ జామునే స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి అనంతరం నైవేద్యం సమర్పించి అభిషేకం, ఆకుపూజ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

25న పట్టాభిరామాలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

వాల్మీకిపురం, మార్చి 22(ఆంధ్రజ్యోతి): స్థానిక పట్టాభిరామాలయంలో 25న మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు కృష్ణమూర్తి, నాగరాజు పేర్కొన్నారు. ఏప్రిల్ 2 నుంచి జరగనున్న పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాల సందర్భంగా ముందస్తుగా ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. అదేరోజున ఆలయం మొత్తం సుగంధ ద్రవ్యాలతో శుద్ధి చేసి ఉత్సవాలకు ముస్తాబు చేయనున్నారు.

రేపు బహిరంగ వేలం

పెద్దతిప్పసముద్రం మార్చి 22 (ఆంధ్రజ్యోతి): పంచాయతీలోని 2025-26కు వారపుసంత, బస్టాండుగేటు, జంతుమాంస విక్రయశాలల రుసుము వసూలు హక్కును సోమవారం వేలం వేయనున్నట్లు పంచాయతీ కార్యదర్శి విద్యావతి తెలిపారు. పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 11 గంటలకు డివిజనల్ పంచాయతీ అధికారి మదనపల్లె, ఎంపీడీఓ, పీటీఎం మండల విస్తరణాధికారి, సర్పంచ్, కార్యదర్శిచే బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనాలనే వారు ధరావతు చెల్లించి వేలంలో పాల్గొనాలని ఆమె సూచించారు. వారపుసంతకు రూ. 10వేలు, బస్టాండుగేటు రూ. 10వేలు, జంతుమాంస విక్రయశాల రూ. 5వేలు నిర్ణయించినట్లు కార్యదర్శి తెలిపారు.

క్షయ, క్యాన్సర్‌పై అవగాహన కలిగిఉండాలి

గుర్రంకొండ, మార్చి 22(ఆంధ్రజ్యోతి): ప్రజలకు క్షయ, క్యాన్సర్ రోగాలపై అవగాహన కల్పించాలని డాక్టర్ రవీంద్రనాయక్ అంగన్‌వాడీ వర్కర్లకు సూచించారు. శనివారం అంగన్‌వాడీ వర్కర్లతో సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు క్యాన్సర్, క్షయ వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ లక్షణాలున్న రోగులను ఆరోగ్య కేంద్రాలకు వచ్చేలా పని చేయాలని కోరారు. హెల్త్ ఎడ్యుకేటర్ మహ్మద్‌రఫీ, సూపర్‌వైజర్ మహాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తు

వాల్మీకిపురం, మార్చి 22(ఆంధ్రజ్యోతి): తరిగొండ రోడ్డులోని ఏపీ మైనార్టీ బాలికల జూనియర్ గురుకుల కళాశాలలో 2025- 26కు జూనియర్ ఇంటర్‌లో ప్రవేశం కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రమామంజుల ప్రకటించారు. 31వ తేదీలోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ఏప్రిల్ 25న అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారన్నారు. స్థానిక కళాశాలలో ఉర్దూ, ఇంగ్లీష్ మీడియంలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తి గల మైనార్టీ విద్యార్థినులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరాలకు 8712625077, 9390614106 నెంబర్లను సమర్పించాలన్నారు.

గిరిజన గురుకులంలో...

పీలేరు, మార్చి 22(ఆంధ్రజ్యోతి): కేవీపల్లె గిరిజన బాలికల గురుకులంలో 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రసాద్‌రావు పేర్కొన్నారు. 5వ తరగతిలో ఎస్సీ బాలికలకు 64, ఎస్సీలకు 10, బీసీలకు 4, ఓసీలకు 2 సీట్లు ఉన్నాయన్నారు. 6వ తరగతిలో ఎస్సీ బాలికలకు 64 బ్యాక్‌లాగ్ సీట్లు, 7వ తరగతిలో 55, 8వ తరగతిలో 46, 9వ తరగతిలో 46 సీట్లు ఉన్నాయని ఆయన వివరించారు. 25వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, జూన్ 4న జరిగే పరీక్షలో విద్యార్థినుల ఎంపిక ఉంటుందన్నారు. వివరాలకు 8374966848, 8367286978, 9441494161ను సంప్రదించాలని తెలిపారు.